



తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి : 04 సంచిక : 527 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ 19- మార్చి, 2025 పేజీలు : 16 వెల రూ.6/



# 30 ఏళ్ల కల సాకారం..

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ బిల్లు అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. దశాబ్దాలుగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ పోరాటానికి గొప్ప విజయం లభించింది. ఇక, ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..

' స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి కాంగ్రెస్ పార్టీ దళితులకు అండగా ఉంటోంది. 2లో



## ఓటర్ కార్డుకి ఆధార్ కార్డు అనుసంధానం తప్పనిసరి

ఆధార్ కార్డు, ఓటర్ కార్డు అనుసంధానానికి ఎన్నికల సంఘం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆర్టికల్ 326, ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950, సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం..ఈపీఐసీ ని ఆధార్‌తో అనుసంధానానికి ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. త్వరలో యుఐడీఏఐ. , కేంద్ర ఎన్నికల సంఘం నిపుణుల మధ్య సాంకేతిక సంప్రదింపులు ప్రారంభం కానున్నాయి.

## రేపు తెలంగాణ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న మల్లు భట్టి విక్రమార్క

- ఉదయం గం.11.14 నిమిషాలకు బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న భట్టి
- రూ. 3.20 లక్షల కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం
- మండలిలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న మంత్రి శ్రీధర్ బాబు



తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క రేపు అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు.



## మోడీతో మ్యూజిక్ మ్యాస్ట్రో భేటీ!

ప్రఖ్యాత సంగీత దర్శకుడు మ్యూజిక్ మ్యాస్ట్రో ఇళయరాజా ప్రధాని మోడీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ ఫోటోలను ఇళయరాజా సోషల్ మీడియాలో షేర్ చేశారు. 2లో



## అసెంబ్లీలో మా గొంతు నొక్కుతున్నారు!

- బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం
- సభ్యుల హక్కులను కాపాడే బాధ్యత స్పీకర్‌దే
- సమాధానం చెప్పలేక పారిపోతున్న ప్రభుత్వం



హైదరాబాద్, : అసెంబ్లీ లో ప్రశ్నోత్తరాలను రద్దు చేస్తూ జీరో అవర్ నిర్వహించడంపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ లాబీలో చిట్ చాట్ చేశారు. 2లో

## ప్రపంచ స్థాయి నగరంగా ఫ్యూచర్ సిటీ : మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్, : ప్రస్తుతం దేశంలో ప్రణాళికాబద్ధమైన నగరం అనగానే చండీగఢ్ గుర్తుకు వస్తుందని రాబోయే రోజుల్లో హైదరాబాద్‌ను కూడా అటువంటి నగరంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని ఐటీ , శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు అన్నారు. 2లో




## హైడ్రా పేరిట లావాదేవీలు చేస్తే కఠిన చర్యలు..

హైదరాబాద్, : హైడ్రా పేరు చెప్పి లావాదేవీలకు, అవకతవకలకు ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలుంటాయని హైడ్రా హెచ్చరించింది. ఈ మేరకు గతేడాది సెప్టెంబరు 3వ తేదీన హైడ్రా స్పష్టమైన ప్రకటన చేసింది. అవకతవకలు జరిగినట్టు ఆధారాలుంటే వెంటనే తన దృష్టికి తీసుకు రావాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కోరారు. 2లో

## బెట్టింగ్స్ యాప్స్ వ్యవహారంలో కీలక పరిణామం.. ఈడీ ఎంట్రీ..

ENFORCEMENT DIRECTORATE (ED)

బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన వారికి తెలంగాణ పోలీసు శాఖ చుక్కలు చూపిస్తోంది. ఇప్పటికే 11 మంది సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లపై క్రిమినల్ కేసులు నమోదు అయ్యాయి. 2లో



## కేసీఆర్‌కు అసెంబ్లీని ఫేజ్ చేసే దమ్ములేదు

తాగునీరు, సాగునీరు సమస్యకు గత కేసీఆర్ సర్కారే కారణమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నీటి ఎద్దడికి కారణం కేసీఆరే అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.హనుమకొండ : కేసీఆర్ ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు అసెంబ్లీని ఫేజ్ చేసే దమ్ములేదని అన్నారు. 2లో

# ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం.. 30 ఏళ్ల కల సాకారం..

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ బిల్లు అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. దశాబ్దాలుగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ పోరాటానికి గొప్ప విజయం లభించింది. ఇక, ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ‘ స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి కాంగ్రెస్ పార్టీ దళితులకు అండగా ఉంటోంది. దశాబ్ధాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరుగుతోంది. ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. బిల్లును ఎకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు నా కృతజ్ఞతలు. నేను ముఖ్యమంత్రిగా ఉండగానే సమస్య పరిష్కారం కావటం సంతోషం’ అని అన్నారు. బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో.. ఎస్సీ సామాజిక వర్గ ఎమ్మెల్యేలు సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

3 గ్రూపులుగా వర్గీకరణ..

రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ షమీమ్ అక్తర్ ఏక సభ్య కమిషన్ సిఫార్సు చేసిన ప్రకారమే 3 గ్రూపులతో ఎస్సీ వర్గీకరణ బిల్లును రూపొందించింది. ఎస్సీల్లో అత్యంత వెనుకబడిన 15 కులాలను గ్రూప్ 1లో చేర్చారు. మొత్తం జనాభాలో వీరి జనాభా 3.288గా ఉంది. వీరికి 1 శాతం రిజర్వేషన్ కల్పించనున్నారు. మధ్యస్థంగా లబ్ధిపొందిన 18 కులాలను గ్రూప్ 2లో చేర్చారు. వీరి జనాభా 62.748గా ఉంది. వీరికి 9శాతం రిజర్వేషన్ కల్పించారు. కాస్త మెరుగైన ప్రయోజనాలు పొందిన 26 కులాలను గ్రూప్ 3లో వేశారు. వీరి జనాభా 33.963గా ఉంది. వీరికి 5 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఏ,బీ,సీ,డీ, కేటగిరీలుగా ఎస్సీ వర్గీకరణను చేసే అవకాశం లేదని కమిషన్ స్పష్టం చేసింది. ప్రభుత్వం.. కమిషన్ సిపార్సుతో పాటు ఎపిరికల్ డేటాను దృష్టిలో పెట్టుకుని న్యాయపర చిక్కులు రాకుండా ఉండేలా బిల్లును సిద్ధం చేసింది.

వర్గీకరణ ఎందు కోసం..

2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఎస్సీ జనాభా 1,38,78,078. వీరిలో మాదిగలు 67,02,609 ఉండగా.. మాలలు 55,70,244 మంది ఉన్నారు. ఈ లెక్కల ప్రకారం మాలల జనాభా కంటే మాదిగల జనాభా 11.3 లక్షలు ఎక్కువ. ఎస్సీల్లో కేవలం ఈ రెండు కులాల జనాభానే 80 శాతం వరకు ఉంటుందని ఓ అంచనా. అందరికీ కలిపి 15 శాతం రిజర్వేషన్లు ఉన్నాయి. ఈ మొత్తం కోటాలో మాలలే ఎక్కువ లాభం పొందుతున్నారనే గొడవ దశాబ్దాల క్రితమే మొదలైంది. 1972 నుంచి మాదిగ వర్గానికి చెందిన నేతలు ముఖ్యమంత్రుల్ని కలుస్తూ వినతి పత్రాలు ఇస్తూ వచ్చారు. మందా క్రిష్ణ మాదిగ కూడా దీనిపై ఎప్పటినుంచో మాట్లాడుతున్నారు..‘ 1996 నాటికి మాదిగలు 18 వేల ఉద్యోగాల్లో ఉండగా, వాటిలో 80-90 శాతం నాల్గో తరగతి ఉద్యోగాలే. మరోవైపు, మాలలు అన్ని రకాలవీ కలిపి 72 వేల ఉద్యోగాల్లో ఉన్నారు’ అని అన్నారు.

## అసెంబ్లీలో మా గొంతు నొక్కుతున్నారు!

# హరీశ్‌రావు మండిపాటు

హైదరాబాద్, : అసెంబ్లీ లో ప్రశ్నోత్తరాలను రద్దు చేస్తూ జీరో అవర్ నిర్వహించడంపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ లాబీలో చిట్ చాట్ చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రజల సాక్షిగా అసెంబ్లీ లో ప్రభుత్వం తమ గొంతు నొక్కుతోందని ఆరోపించారు. అదేవిధంగా విపక్షంలో తమతో పాటు ఉన్న ఎంఐఎం పార్టీకి కూడా మంత్రులను ప్రశ్నలు అడిగేందుకు కనీస అవకాశం ఇవ్వకపోవడం దారుణమని ఫైర్ అయ్యారు. ఇదే అంశంపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను ప్రశ్నించినా.. ఆయన నుంచి సమాధానం లేకపోవడం ఆశ్చర్యంగా ఉందని కామెంట్ చేశారు.

సభ్యుల హక్కులను కాపాడే బాధ్యత స్పీకర్‌దే

సభ్యుల హక్కులను కాపాడే బాధ్యత స్పీకర్‌పైనే ఉందని.. ప్రశ్నోత్తరాల రద్దు చేయడంపై ఆయన వెంటనే సమాధానం చెప్పాలని హరీశ్‌రావు అన్నారు. మరోవైపు ప్రభుత్వం విడుదల చేసిన జీవోలను సైతం ఆన్‌లైన్ లో పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా పంటలు ఎండుతున్నాయని అన్నారు. హెచ్ఎండీఏ భూములను తాకట్టు పెట్టి మరో రూ.20 వేల కోట్లు అప్పు తెచ్చేందుకు సర్కార్ రెడీ అవుతోందని వాటిపై మాట్లాడేందుకు సభలో మాట్లాడేందుకు తమకు అవకాశం కల్పించడం లేదని హరీశ్ రావు ధ్వజమెత్తారు.

సమాధానం చెప్పలేక పారిపోతున్న ప్రభుత్వం

హరీశ్‌రావు మాట్లాడుతూ %"% ప్రశ్నోత్తరాలు పై సమాధానం చెప్పలేక ప్రభుత్వం పారిపోతుందన్నారు. అందుకే ఈరోజు కీలకమైన ప్రశ్నోత్తరాలు ఉన్నాయి అని సమాధానం చెప్పలేక రద్దు చేసుకుందన్నారు. దీని పైన స్పీకర్‌కు, కార్యదర్శికి అభ్యంతరం చెప్పామన్నారు. ఈ ప్రభుత్వం హెఎండీఏ భూములు తాకట్టు పెట్టి 20 వేల కోట్లు అప్పు తెస్తున్నారని, టీజీ %××%సీ పది వేల కోట్లు, హెచ్ఎండీఏ ఆస్తులు కుదబెట్టి 20 వేల కోట్లు, హెచ్ఎండబ్ల్యూఎస్ 10 వేల కోట్లు, జీహెచ్ఎంసీ ఆస్తులను తాకట్టు పెట్టి 10 వేల కోట్లు అప్పులు తెచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైందన్నారు. తమ ప్రశ్నల పై సమాధానం చెప్పలేక మా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందన్నారు. ఆంధ్ర జలదోపిడీ కారణంగా మహబూబ్ నగర్, నల్లగొండలో పంటలు ఎండిపోతున్నాయని, తమ ప్రభుత్వ హయాంలో 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, ప్రస్తుత ప్రభుత్వం కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొన్నది 24 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే అని అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం పూర్తి విఫలమైందన్నారు. యాసంగి రైతు భరోసా ఇంతవరకు ఇవ్వలేదన్నారు. వరంగల్ జిల్లాలో దేవాదుల కింద పంటలు ఎండిపోతున్నాయని, మల్లన్న సాగర్, దుబ్బాకలో పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ప్రశ్నోత్తరాలు రద్దు చేశారన్నారు.

## ఓటర్ కార్డుకి ఆధార్ కార్డు అనుసంధానం తప్పనిసరి

ఆధార్ కార్డు, ఓటర్ కార్డు అనుసంధానానికి ఎన్నికల సంఘం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆర్టికల్ 326, ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950, సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం..ఈపీఐసీ ని ఆధార్‌తో అనుసంధానానికి ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. త్వరలో యుఐడీఏఐ. , కేంద్ర ఎన్నికల సంఘం నిపుణుల మధ్య సాంకేతిక సంప్రదింపులు ప్రారంభం కానున్నాయి.

సీఈసీ జ్ఞానేష్ కుమార్, ఈసీలు డాక్టర్ సుఖ్‌బీర్ సింగ్ సంధు డాక్టర్ వివేక్ జోషి, కేంద్ర హోంశాఖ కార్యదర్శి, లెజిస్లేటివ్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీ, యుఐడీఏఐ , కేంద్ర ఎన్నికల సంఘం సాంకేతిక నిపుణులు నేడు కేంద్ర ఎన్నికల సంఘం కార్యాలయం నిర్వచన్ సదన్ లో భేటీ అయ్యారు.

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 326 ప్రకారం, భారత పౌరుడికి మాత్రమే ఓటు హక్కు ఇవ్వబడుతుంది. ఆధార్ కార్డు ఒక వ్యక్తి గుర్తింపును మాత్రమే నిర్ధారిస్తుంది. ఓటర్ కార్డును ఆధార్‌తో అనుసంధానం చేయడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 326, ప్రజాప్రాతినిధ్య చట్టం1950లోని సెక్షన్ 23(4), 23(5), 23(6)లోని నిబంధనల ప్రకారం.. సుప్రీం కోర్టు తీర్పునకు అనుగుణంగా మాత్రమే జరుగుతుందని నిర్ణయించారు. యుఐడీఏఐ కేంద్ర ఎన్నికల సంఘం కలిసి త్వరలో ముందడుగు వేయనుంది.

## రేపు తెలంగాణ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న మల్లు భట్టి విక్రమార్క

ఉదయం గం.11.14 నిమిషాలకు బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న భట్టి

రూ. 3.20 లక్షల కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం

మండలిలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న మంత్రి శ్రీధర్ బాబు

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క రేపు అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఉదయం 11.14 గంటలకు శాసనసభలో భట్టి విక్రమార్క, శాసనమండలిలో మంత్రి శ్రీధర్ బాబు బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు.బుధవారం ఉదయం 9.30 గంటలకు అసెంబ్లీ కమిటీ హాలులో మంత్రివర్గ సమావేశం జరగనుంది. బడ్జెట్ ప్రతిపాదనలను మంత్రివర్గం ఆమోదించనుంది. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇది రెండో బడ్జెట్. సుమారు రూ.3.20 లక్షల కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశముంది.

## మోడీతో మ్యూజిక్ మ్యాస్ట్రో భేటీ !

ప్రఖ్యాత సంగీత దర్శకుడు మ్యూజిక్ మ్యాస్ట్రో ఇళయరాజా ప్రధాని మోడీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ ఫోటోలను ఇళయరాజా సోషల్ మీడియాలో షేర్ చేశారు.“మోడీజీతో ఇది చిరస్మరణీయమైన సమావేశం. నా ‘సింఫనీ-వాలియంట్’తో సహా పలు అంశాలను మేము చర్చించాము. ఆయన ప్రశంస, మద్దతుకు నేను కృతజ్ఞుడను”. అని ఇళయరాజా పేర్కొన్నారు.

ఇళయరాజా ఇటీవల లండన్‌లో ‘వాలియంట్’ పేరుతో ఒక సంగీత కార్యక్రమాన్ని నిర్వహించిన విషయం తెలిసిందే. లండన్‌లో వెస్టన్ క్లాసికల్ సింఫొనీని నిర్వహించిన తొలి ఆసియా సంగీత స్వరకర్తగా ఇళయరాజా రికార్డు సృష్టించారు.

## కేసీఆర్‌కు అసెంబ్లీని ఫేజ్ చేసే దమ్ములేదు

తాగునీరు, సాగునీరు సమస్యకు గత కేసీఆర్ సర్కారే కారణమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నీటి ఎద్దడికి కారణం కేసీఆరే అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.హనుమకొండ : కేసీఆర్ ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు అసెంబ్లీని ఫేజ్ చేసే దమ్ములేదని అన్నారు. అందుకే చర్చలేని సమయంలో, బడ్జెట్ చదివే సమయంలో అసెంబ్లీకి వచ్చిపోతున్నారని చెప్పారు. ఇవాళ(మంగళవారం) హనుమకొండలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి పనుల్లో మంత్రులు పాల్గొన్నారు. దేవాదుల ఫేస్-3 పంప్‌హౌస్‌ను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించడానికి వచ్చారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇవాళ రాష్ట్రంలో ఉన్న నీటి ఎద్దడికి కారణం కేసీఆరే అని తెలిపారు. కమీషన్ల కోసం,శిలా ఫలకాల కోసమే కొత్త ప్రాజెక్టులు తెచ్చారు.. దేవాదులను నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో అనుకున్న దానికంటే రైతులు ఎక్కువ సాగుచేశారని తెలిపారు. రైతుల పంటలు ఎండిపోకుండా కాపాడే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. బడ్జెట్ సమావేశాలకంటే రైతుల సమస్యలే ముఖ్యమని వచ్చామన్నారు. ఎంత పొద్దుపోయినా పంపు ఆన్ చేసి వెళ్తామని అన్నారు. నాటి ప్రభుత్వం దేవాదుల పూర్తి చేసి ఉంటే ర్కైతులకు ఈ స్థితి వచ్చేది కాదని తెలిపారు. అంచనా వ్యయం పెరగడానికి కూడా కేసీఆర్ నిర్లక్ష్యమే కారణమని అన్నారు. తాగునీరు, సాగునీరు సమస్యకు గత కేసీఆర్ సర్కారే కారణమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బెట్టింగ్స్ యాప్స్ వ్యవహారంలో కీలక పరిణామం..ఈడీ ఎంట్రీ..

ఈ నేపథ్యంలో బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ సమస్య ఈడీ వరకు చేరింది. బెట్టింగ్ యాప్స్ ప్రచారం చేసిన యూట్యూబర్ల వ్యవహారంపై ఈడీ ఆరా తీసింది. బెట్టింగ్ యాప్స్ చెల్లింపుల వ్యవహారంపై విచారణ చేసింది. పోలీసులు నమోదు చేసిన కేసు వివరాలను సైతం తెప్పించుకుంది. మనీ లాండరింగ్, హవాలా రూపంలో చెల్లింపులు జరిగినట్లు ఈడీ అనుమానం వ్యక్తం చేస్తోంది.ఈడీ అధికారులు 11 మంది యూట్యూబర్ల సంపాదనపై ఆరా తీస్తున్నారు. ఈడీ ఎంట్రీతో సదరు బెట్టింగ్ యాప్స్ ప్రమోటర్ల జీవితాలు మరింత దారుణ స్థితికి వెళ్లే అవకాశం ఉంది. మనీ లాండరింగ్, హవాలా కోణం బయటపడితే.. ఇక చిప్పకూడు తప్పదు. కాగా, బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన వారిలో కేవలం సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు మాత్రమే కాదు.. ఓ పోలీస్ కానిస్టేబుల్ కూడా ఉన్నాడు. హబీబ్‌నగర్ పీఎస్‌లో పనిచేస్తున్న కిరణ్ గౌడ్ బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేశాడు. యూనిఫామ్ వేసుకుని మరీ బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేశాడు. అంతేకాదు.. టెలిగ్రామ్ ఛానల్‌లో బెట్టింగ్ యాప్స్ గురించి టిప్స్ కూడా ఇచ్చాడు. ఈ నేపథ్యంలో కిరణ్ గౌడ్‌పై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.

## ప్రపంచ స్థాయి నగరంగా ఫ్యూచర్ సిటీ : మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, : ప్రస్తుతం దేశంలో ప్రణాళికాబద్ధమైన నగరం అనగానే చండీగఢ్ గుర్తుకు వస్తుందని రాబోయే రోజుల్లో హైదరాబాద్‌ను కూడా అటువంటి నగరంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని ఐటీ , శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు అన్నారు. మంగళవారం శాసనసభలో ఆయన మాట్లాడారు. శంషాబాద్ విమానాశ్రయం ఓఆర్ఆర్ (ఔటర్ రింగ్ రోడ్) ను కేంద్రంగా చేసుకుని పట్టణీకరణ వేగంగా జరుగుతోందని ఈ నేపథ్యంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా “ఫ్యూచర్ సిటీ” పేరిట ప్రత్యేక నగరాన్ని అన్ని హంగులతో నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ కు ధీటుగా ఈ ఫ్యూచర్ సిటీని ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ ఫ్యూచర్ సిటీ పరిధి రంగారెడ్డి జిల్లాకు చెందిన ఏడు మండలాల్లోని 56 రెవెన్యూ గ్రామాల పరిధిలోని 770 చ.కి.మీల విస్తీర్ణంలో విస్తరించి ఉంటుందని వెల్లడించారు. ఫ్యూచర్ సిటీని అన్ని సదుపాయాలతో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసేందుకు “ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ”ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఫ్యూచర్ సిటీ తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు దన్నుగా నిలిచి, రాష్ట్రాభివృద్ధికి, పరిశ్రమల ఏర్పాటు, ఉద్యోగాల కల్పనకు తోడ్పడుతుందన్నారు.

దుమారం రేపిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు వ్యాఖ్యలు

మండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఫోర్త్ సిటీ కాదు, ఫోర్ బ్రదర్స్ సిటీ కడుతున్నారని శంభీపూర్ రాజు అన్నారు. ఈ వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు తగవన్నారు. దాంతో తాను ఎవరి పేరు తీసుకోలేదని, శాసనసభలో అంతకన్నా దారుణంగా వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. మండలి చైర్మన్ కలుగు చేసుకుని ఇక్కడ అలాంటివి మాట్లాడొద్దు అని సూచించారు. ఇక్కడ ఓ రూల్, ఓ పద్దతి ఉందని, దాని ప్రకారమే మాట్లాడాలని సూచించారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ శంబీపూర్ రాజు శాసనసభకు రావాలని అక్కడ ఆ రకమైన సమాధాం చెబుతామన్నారు. ఇది పెద్దల సభ%"% ఇది ఆదర్శప్రాయంగా ఉండాలని కోరుకుంటున్నానన్నారు.

పత్యక్షంగా కాని.. పరోక్షంగా కాని హైడ్రా పేరును వినియోగించుకుని వసూళ్లకు పాల్పడినా, అవకతవకలు చేసినా వారిపైనా కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. ఈ క్రమంలోనే ఇప్పటికే పలువురిపై కేసులు కూడా పెట్టామన్నారు.

నోటీసులు ఇచ్చి హైడ్రా లావాదేవీలు చేస్తున్నట్టు ఏవైనా ఫిర్యాదులుంటే జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి గారు తమ దృష్టికి కాని, ఏసీబీ, విజిలెన్స్, పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లవచ్చన్నారు.

వంశీరాం బిల్డర్లపై ఎమ్మెల్యే ఫిర్యాదు అందలేదు..

గత సంవత్సరం 18.8.24న, 21.12.24 తేదీల్లో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి నుంచి హైడ్రాకు రెండు ఫిర్యాదులు అందాయి. ఖాజాగూడలోని తౌతానికుంటలో నీరు నిలిచిపోవడం వల్ల.. గ్రీన్‌గ్రేస్ అపార్టుమెంట్ సెల్లార్‌లోకి నీరు చేరుతోందనేది ఒకటి కాగా.. తౌతానికుంట నిండిన తర్వాత వరద నీరు భగీరథమ్మచెరువుకు వెళ్లడంలేదనేది రెండోది.

ఈ రెండు ఫిర్యాదులపైన కూడా నేరుగా తానే రెండు సార్లు క్షేత్ర స్థాయిలో పర్యటించి సమస్యలను తెలుసుకున్న విషయాన్ని కమిషనర్ గుర్తు చేశారు. పైనుంచి వచ్చిన వరదను తౌతానికుంటకు తర్వాత భగీరథమ్మ చెరువులోకి వెళ్లే అవకాశాలను పరిశీలించారు. భగీరథమ్మ చెరువులో ఆక్రమణలు గత ఏడాది డిసెంబరు చివరి వారంలో హైడ్రా తొలగించింది.ఫోన్‌లు వస్తే వెంటనే మాట్లాడి సమస్య తెలుసుకోవడం.. ఒక వేళ సమావేశాల్లో ఉన్నప్పుడు ఫోను లిఫ్ట్ చేయలేకపోయినా.. ఫిర్యాదుదారులు మెసేజ్ పెడితే స్పందించడం సర్వసాధరణంగా జరుగుతుందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు.

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలోనే కాకుండా.. పని దినాల్లో మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకూ ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్నట్టు కమిషనర్ పేర్కొన్నారు.

ఎమ్మెల్యేల ఫిర్యాదులకే స్పందన కరువా అని అనిరుధ్‌రెడ్డి ఆరోపణలు చేసినట్టు వచ్చిన వార్తల నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఈ వివరణ ఇచ్చారు.ఫిర్యాదులపై వెంటనే చర్యలు:ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై హైడ్రా వెంటనే స్పందిస్తుంది. నేరుగా క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటోంది. ఫిర్యాదులపై హైడ్రా వెంటనే స్పందిస్తుందని ప్రజలు గ్రహించారు. హైడ్రాకు ఫిర్యాదు చేస్తే దశాబ్దాల సమస్యలకు కూడా వెంటనే పరిష్కారం లభిస్తుందని ప్రజలు నమ్ముతున్నారు.ఇలా హైడ్రాకు 9800ల ఫిర్యాదులందాయి. వీటిలో చాలా వరకు పరిష్కారమయ్యాయి. ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా, సాంకేతికంగా, క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. కొన్ని సమస్యలు పరిష్కారానికి సమయం తీసుకోడానికి ఇవే కారణాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చెప్పారు.ఫిర్యాదులపై సమీక్ష:ప్రతి సోమవారం ఉదయం 11 గంటల నుంచి రాత్రి వరకూ నిర్వహించే ప్రజావాణిలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్వయంగా ఫిర్యాదులను పరిశీలిస్తారు. ఫిర్యాదు దారుల ముందే.. గూగుల్ మ్యాప్స్, శాటిలైట్ ఇమేజెస్, సర్వే ఆఫ్ ఇండియా మ్యాపుల ఆధారంగా.. అప్పటికప్పుడే సమస్యపై చర్చించి.. సంబంధిత అధికారులకు వాటి పరిష్కార బాధ్యతలను అప్పగిస్తారు.

అక్కడితో ఆగకుండా.. ఫిర్యాదుల పరిష్కారం ఎంతవరకు వచ్చిందనేది వారంలో రెండు రోజులు కమిషనర్ సమీక్షిస్తారు.

# బడుగు బలహీన వర్గాలకు నేడు చారిత్రాత్మక దినం

## పెబ్బేరు మండలంలోని రంగాపురం గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు



**అక్షర విజేత పెబ్బేర్**

వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం రంగాపురం గ్రామం లో సీసీ కెమెరా ల కోసం నెల రోజుల క్రితం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎస్సై హరిప్రసాద్ రెడ్డి సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో కొంతమంది దాతలు సహకరించి పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ కుమార్ గారికి అందజేయడం జరిగింది.మంగళవారం ట్రాక్టర్ అసోసియేషన్ నుంచి 25 మంది ట్రాక్టర్ ఓనర్లు 50వేల రూపాయలు కాంగ్రెస్ నాయకులు బి.రాంచంద్రారెడ్డి ఆద్వర్యంలో పంచాయతీ కార్యదర్శికి అందజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు బి.రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ... మన గ్రామంలో గతంలో ఎన్నో దొంగతనాలు జరిగే చాలామంది నష్టపోయారని,నేరాల అదుపునకు, ప్రమాదాలు, దొంగతనాలు జరిగినప్పుడు నిందితులను గుర్తించడానికి సీసీ కెమెరాలు ఎంతో దోహద పడుతాయన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు మన గ్రామంలో దాతలు ముందుకు వచ్చి సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ కుమార్,ట్రాక్టర్ అసోసియేషన్ సంఘం అధ్యక్షులు బెరికి లక్ష్మణ్, దాది శేఖర్, బండమీధి గోవిందు,గడ్డం శేఖర్,మండ్ల నరేష్,గొల్ల రాముడు,బండమీది కురుమన్న,మండ్ల గట్టన్న,గడ్డం చెన్నకేశవులు,ఎండి సలీం,ఎర్ర రాముడు,పిట్ట గణేష్,కావలి ఊషన్న తదితరులు పాల్గొన్నారు

## లపదో రోజుకు చేరుకున్న ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు

**-ఎంఆర్పిఎస్ ముదిగొండ మండల శాఖ**



**అక్షర విజేత ముదిగొండ ః-**

బడ్జెట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణను త్వరగా పూర్తి చేయాలంటూ విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో జనాభా దామాషా ప్రకారం ఎవరి వాటా వారికి దక్కాలంటూ మండలం ఎమ్మార్వో ఆఫీస్ వద్ద చేపట్టిన దీక్షలో వల్లభి గ్రామం నుండి పాల్గొన్న ఎంద్రాతి గోపాలరావు అధ్యక్షతన ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ లంజపల్లి భద్రం మాదిగ ముదిగొండ ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు బొడ్డు అనిల్ మాదిగ ఎమ్మెస్పీ మండల అధ్యక్షులు పడిశాల నాగేశ్వరరావు మాదిగ ఎంఎస్పి మండల అధికార ప్రతినిధి కట్టకూరి సురేష్ మాదిగ ఎం జె ఎఫ్ మండల నాయకులు నాగబాబు మాదిగ యువసేన అధ్యక్షుడు నారపంగు పొంగు జానీ మాదిగ జొన్నలగడ్డ నాగ మాదిగ మాదిగ బొడ్డు మహేష్ మాదిగ సురపల్లి ఉపేందర్ మాదిగ రాయల రామారావు నారపంగు శ్రీను మాదిగ ఎల్ సుందర్ రావు, ఎమ్మార్పీఎస్ మాజీ జాతీయ కార్యదర్శి పులిపాటి ప్రకాష్ మాదిగ ముదిగొండ మండల సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్ద పొంగు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అభయ హస్తం కింద ఒక్కో దళిత కుటుంబానికి 12 లక్షల రూపాయలు కేటాయించాలి

**-బంకా మల్లయ్య బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు.**



**అక్షర విజేత ముదిగొండః-**

ఈ బడ్జెట్ సమావేశాలలోనే అంబేద్కర్ అభయాహస్తం కింద ఒక్కో దళిత కుటుంబానికి ప్రభుత్వం ఇస్తానన్న రూ 12 లక్షల రూపాయలు కేటాయించాలి. గత బడ్జెట్లో ప్రభుత్వం ఖర్చు చేసిన ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులకు శ్వేత పత్రం విడుదల చేయాలి. ఈ బడ్జెట్ సమావేశాల్లో నే సబ్ ప్లాన్ నిధులు కేటాయించి దళిత గ్రామాలలో అభివృద్ధికి పాటుపడాలి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు తక్షణమే అమలు చేయాలి.ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంతో పాటు తక్షణమే జీవో అమలు చేయాలి పై డిమాండ్స్ ఉభయ సభల్లోనూ చర్చ జరగాలి వాటి ఆమోదం కోసం కృషి జరపాలని బిఆర్ఎస్ ఎస్సీ సెల్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు బంకా మల్లయ్య డిమాండ్ చేశారు.

## ఎరువుల దుకాణం ను ప్రారంభించిన డీఆర్డిఓ రఘువరుణ్



**అక్షర విజేత మల్యాల కొండగట్టు**

మల్యాల మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో మంగళవారం శ్రీ ధరణి ఎఫ్ పి ఓ (మహిళ వవసాయా దారుల సమాఖ్య ) ద్వారా ఏర్పాటు చేసిన ఎరువుల దుకాణం ను డిఆర్డిఓ రఘువరుణ్ ప్రారంభించారు.డిఆర్డిఓ రఘువరన్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వం అందించే కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ వివిధ కార్యక్రమాలు చేపట్టి మహిళ పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ఏపీడి చరణ్ దాస్, ఎమ్మార్వో



మునిందర్,ఎంపీడీఓ స్వాతి,మండల వవసాయా అధికారి,డిపిఎం వెంకటేష్,విజయభారతి, ఏపీఎం రాజయ్య,హుస్సేన్,ఎం ఎస్ ప్రెసిడెంట్ అంజలి,శ్రీ ధరణి ఎఫ్ పి ఓ ప్రెసిడెంట్ మానస,ఎఫ్ పి ఓ సీఈఓ శ్రీధర్,సిసి కృష్ణ మోహన్,మహిళ సంఘాల సభ్యులు పాలుగోన్నారు.

**-కందిమల్ల వీరబాబు మధిర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడు.**

**అక్షర విజేత ముదిగొండ :**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీ మేరకు, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జొడో యాత్ర లో ఇచ్చిన మాట ప్రకారం దేశంలోనే మొదటిసారిగా కుల గణన నిర్వహించి అసెంబ్లీ లో 42 శాతానికి పెంచుతూ బిసి రిజర్వేషన్ల అమలు చేసేందుకు బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో-రాహుల్ గాంధీ కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి మరియు క్యాబినెట్ మంత్రు లకు ధన్యవాదాలు.42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బిల్లును చట్టసభల్లో ఆమోదంతో బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమనినిరూపితమైంది.చారిత్రాత్మక బీసీ బిల్లును ప్రవేశపెడుతున్న కాంగ్రెస్‌తో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కలిసిరాకపోతే బీసీ సామాజికవర్గం ఆ పార్టీలను ఎన్నటికీ క్షమించదు.బీజేపీ వారికి నిజంగా బీసీలకు న్యాయం చేయాలని ఉంటే దీన్ని కేంద్రంలో కూడా ఆమోదించేలా బీజేపీ అధిష్టానాన్ని ఒప్పించాలి. విద్య, ఉపాధి రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బిల్లును చట్టసభల్లో ఆమోదంతో కాంగ్రెస్ పార్టీయే బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేస్తుందని మరోసారి రుజువయ్యింది.సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుందని చెప్పడానికి బీసీ రిజర్వేషన్ల, ఎస్సీ వర్గీకరణ బిల్లులను చట్టసభల్లో ప్రవేశపెట్టడమే నిదర్శనం.ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రకారం రాష్ట్రంలో కులగణన పూర్తి చేసి కాంగ్రెస్ చరిత్ర సృష్టించడమే కాకుండా దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాని డిమాండ్ చేస్తున్నా,కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్నిడిమాండ్ చేస్తున్నా..బీజేపీ నేతలకు చిత్త శుద్ధి ఉంటే 42 శాతం రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు తెలపండి.రాష్ట్రంలో కులగణన పూర్తి చేసిన కాంగ్రెస్ బీసీలకు న్యాయం చేసే దిశగా వారికి స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్య, ఉపాధి రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బిల్లును చట్టసభల్లో ఆమోదం తర్వాత కేంద్రానికి పంపిస్తుంది.గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లు 23 శాతానికి తగ్గించి చారిత్రాత్మక తప్పు చేసిన బీఆర్ఎస్ ఇప్పుడు పశ్చాతాపం వ్యక్తం చేస్తూ, బిల్లు ఆమోదం కోసం కేంద్రంపై ఒత్తిడి



తేవాలి.తెలంగాణకు తొలి ముఖ్యమంత్రిగా దళితుడిని చేస్తానని చెప్పిన కేసీఆర్, గెలిచాక తానే గద్దెనెక్కి దళితులను అవమానించారు అని గుర్తుచేశారు.బీసీ రిజర్వేషన్ బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్రా ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన కందిమల్ల వీరబాబు మధిర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బి బ్లాకు అధ్యక్షుడు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి..

**-అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి**

**-ఓటరు జాబితా సవరణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**

**అక్షర విజేత ఖమ్మం :**

జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఓటర్ జాబితా సవరణపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ జాబితా సవరణ పకడ్బందీగా జరగాలని, ప్రజాస్వామ్య విలువలు నెలకొల్పేందుకు ఓటర్ జాబితా చాలా కీలకమని, సరైన ఓటర్ జాబితాతో ఎన్నికలు నిర్వహిస్తే ప్రజాస్వామ్యం నిలబడుతుందని అన్నారు. ఓటర్ జాబితా, పారదర్శకమైన పోలింగ్ సిబ్బంది, ఈవిఎం యంత్రాలు, బ్యాలెట్ పేపర్లు ఎన్నికల వ్యవస్థకు కీలకమని అదనపు కలెక్టర్ అన్నారు. ఎన్నికల సమయంలో కాకుండా ఓటర్ జాబితా సవరణపై రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎప్పటి కప్పుడు సమీక్ష చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఓటర్ జాబితా నుంచి పేర్లు తొలగించే సమయంలో తప్పనిసరిగా నిర్దేశిత మార్గదర్శకాలు పాటించాలని అన్నారు. జిల్లాలో ఫారం 6 క్రింద 4 వేల 734 దరఖాస్తులు రాగా, 3 వేల 267 నూతన ఓటర్లను నమోదు చేశామని, 943 దరఖాస్తులు తిరస్కరించామని, 550 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ఫారం 7 క్రింద 3 వేల 352 దరఖాస్తులు రాగా, 2450 పరిష్కరించామని, 411 దరఖాస్తులు తిరస్కరించామని, 491 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ఫారం 8 క్రింద 11 వేల 820 దరఖాస్తులు రాగా, 9వేల 573 పరిష్కరించామని, 1320 దరఖాస్తులు తిరస్కరించామని, 927 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో ఉన్న 1459 పోలింగ్ కేంద్రాలకు గాను ఈవిఎం గోడౌన్ లో 5 వేల 824 బ్యాలెట్ యూనిట్లు,



2 వేల 202 కంట్రోల్ యూనిట్ లు, 2 వేల 218 వివి ప్యాట్ లు అందుబాటులో ఉన్నాయని అదనపు కలెక్టర్ రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు. గత అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసిన ఇద్దరు అభ్యర్థులు వ్యయ వివరాలు నమోదు చేయలేదని అదనపు కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని కోరారు. ఓటర్ జాబితా సవరణపై ఎటువంటి సందేహాలు, ఫిర్యాదులు, సూచనలు ఉన్న తెలియజేయాలని అన్నారు.ఈ సమావేశంలో బి.ఎస్.పి. పార్టీ ప్రతినిధి సి.హెచ్. నాగేశ్వర్ రావు, బిజెపి పార్టీ ప్రతినిధి జి. విద్యా సాగర్, సీపీఐ (ఎం) పార్టీ ప్రతినిధి ఎన్. నాగేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, బి.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధి లింగా బోయిన సతీష్, టిడిపి పార్టీ ప్రతినిధి పి.టి.ఆర్. కృష్ణ ప్రసాద్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సిహెచ్. స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్ గేమింగ్ కి అలవాటు పడి యువత ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు

**- జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్**

**- సోషల్ మీడియా వేదికగా ఆన్‌లైన్ బెట్టింగ్ గేమింగ్ యాప్స్ లను ప్రమోట్ (ప్రోత్సాహించే) వారి సమాచారం అందించాలి**

**-బెట్టింగ్ లపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది**

**-మోసపూరిత ప్రకటనలు నమ్మి సందేశాలు సందేశాలు ఇతర వివరాలు పంపవద్దు**

**-ఆన్లైన్లో డబ్బులు ఎక్కువ ఇస్తామంటే ఎట్టి పరిస్థితుల్లో కూడా నమ్మవద్దు- జిల్లా ఎస్పీ**

**-యువత విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్ గేమ్ యాప్‌లకి అలవాటు పడి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ కి పాల్పడిన ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడిన ప్రోత్సాహించిన కఠిన శిక్షలు తప్పవని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్ హెచ్చరించారు**

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేటి సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగింది ప్రతిఒక్కరికీ ఇంటర్నెట్ అందుబాటులో ఉండడం కొన్ని సందర్భాల్లో అవగాహన లోపం వల్ల చాలామంది ప్రజలు యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు మోసపూరిత ప్రకటనలు సందేశాలు చూసి మోసపోతున్నారు ఆన్లైన్ బెట్టింగులు పెట్టడం ఆన్లైన్ లో పెయింగ్ గేమ్స్ ఆడటం గుర్తింపు లేని అంతర్జాల సంస్థల్లో డబ్బు పెట్టుబడుల వల్ల చాలామంది ఆర్థిక నష్టాల బారిన పడుతున్నారని తద్వారా జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని తెలిపినారు అవగాహన లేక అత్యాశకు పోయి ఆన్లైన్ నందు పెట్టుబడులు పెట్టడం వల్ల కూడా ప్రజలు మోసాలబారిన పడుతున్నారు బెట్టింగ్ యాప్ లు చాలా ప్రమాదకరమైనవి




వీటిల్లో ఒక్కసారి చిక్కుకుంటే బయటకు రావడం ఇబ్బంది అవుతుంది యాప్ నిర్వాహకుల నుండి బెదిరింపులు వస్తాయి అన్నారు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చున్న భ్రమలో యువత విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ కి బానిసలుగా మరి అప్పులపాలపై ప్రాణాలకు మీదకు తెచ్చుకొని విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు ముఖ్యంగా సోషల్ మీడియా ఇన్ఫ్లున్సర్లు సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువతలో దీని వ్యసనం పెరుగుతోందని వీటి కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ కి పాల్పడిన ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడిన ప్రోత్సాహించిన కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు ఆన్‌లైన్ బెట్టింగ్ గేమింగ్ యాప్ లు ఆయా యాప్ నిర్వహకుల సూచనల మేరకే ఆపరేట్ చేయబడుతాయని ఆన్లైన్ గేమింగ్ మాటున ప్రమాదకర మాల్ ప్రాక్టీస్ ఉంటుంది ఫెక్ లింక్స్ తో వ్యక్తి గత సమాచారం అకౌంట్ వివరాలు తెలుసుకొనే అవకాశం ఉన్నందున గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు ఈఅక్రమ బెట్టింగ్ యాప్‌లను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసే ఎవరిపైనా ఉపేక్షించేది లేదని ప్రజలు యువత అప్రమత్తంగా ఉండి ఇటువంటి కార్యకలాపాలపై వెంటనే డయల్ 100 కు, స్థానిక పోలీస్ వారికి సమాచారం అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు జిల్లాలో సోషల్ మీడియా ఇన్ఫ్లుఎన్సర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అక్రమ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించి ప్రచారాన్ని చేయవద్దని ఆన్‌లైన్ బెట్టింగ్ ఆన్‌లైన్ గేమ్స్ వలన కలిగే పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు

అక్షర విజేత
19 బుధవారం మార్చి, 2025

# తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును యదాతథంగా ఉంచకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమం

**-ఖమ్మం జిల్లా , నగర ఆర్యవైశ్య సంఘాల అధ్యక్షులు హెచ్చరిక.**

**అక్షర విజేత ఖమ్మం:**



తెలంగాణ ప్రభుత్వం నిన్న తెలుగు విశ్వవిద్యాలయానికి ఉన్న పొట్టి శ్రీరాములు పేరును మార్చడం పట్ల ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం మరియు ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సోదరులంతా కలిసి ఖమ్మంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించి పొట్టి శ్రీరాములు పేరు మార్చడాని వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించి నిర్ణయాన్ని వెంటనే వెనక్కు తీసుకోకపోతే ఈ నిరసన కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఉద్ధృతం చేసి ఆర్యవైశ్యుల యొక్క సత్తా చూపిస్తామని ఆర్యవైశ్యులంతా ముక్త కంఠంతో నినదించారు . ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి సీతాచంద్రరావు , ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుమ్మడవెల్లి శ్రీనివాస్ , గౌరవ అధ్యక్షులు గోళ్ళ రాధాకృష్ణమూర్తి , శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ చైర్మన్ మేళ్లచెరువు వెంకటేశ్వరరావు , ఉమ్మడి జిల్లాల వాసవి క్లబ్ గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు , చాంబర్ ఆఫ్ కామర్స్ ఖమ్మం అధ్యక్షులు చిన్ని కృష్ణారావు , ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు కొప్పు నరేష్ కుమార్ , ప్రముఖ బిజెపి నాయకులు సన్నె ఉదయ్ ప్రతాప్ , కిరాణం అండ్ జాగరీ మర్చంట్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు వేములపల్లి వెంకటేశ్వరరావు , జిల్లా ఆర్య సంఘం మాజీ అధ్యక్షులు వనమా



వేణుగోపాలరావు , ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ పాలకవర్గం మాశెట్టి వరప్రసాద్ , రాయపూడి రవికుమార్ , రాయపూడి జయరారమ్ , ఊటూరి లక్ష్మీ నరసరావు , యడమకంటి రామారావు , గుంటుపల్లి దివాకర్ గుప్తా , కూరా శ్రీనివాస్ , బూర్లె పుల్లారావు , చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షులు మిట్టపల్లి రవి , జిల్లా మాజీ నాయకులు వనమా విశ్వేశ్వరరావు , నూకల శ్రీనివాస్ , వనమా కిరణ్ కుమార్ , తెలంగాణ రాష్ట్ర కమిటీ వైస్ చైర్మన్ విన్నమూరి వెంకట సుబ్బారావు , ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ గౌరవ సలహాదారులు కొంకిమల్ల మృత్యుంజయరావు , మిట్టపల్లి కిరణ్ కుమార్ , మిట్టపల్లి సత్యం బాబు , ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం విద్యా కమిటీ చైర్మన్ పాల్వాయి వెంకటేశ్వరరావు , రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ , తేలుకుంట ధనుంజయ రావు , బీజ్యాల విశ్వనాథం  కల్చరల్ కమిటీ చైర్మన్ కందిబండ వేణుగోపాల్ , కొత్తూరు రమేష్ చింతకాని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వేంకట నారాయణ , మహిళా ఆర్యవైశ్య సంఘం నాయకులు యర్రం సుజాత సముద్రాల రాజేశ్వరి , రాయపూడి ఫణి రాజ్ తదితరులు పాల్గొన్నారు మరియు ఈ కార్యక్రమానికి అన్ని రాజకీయపక్షాలు మద్దతు తెలిపాయి . రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ చర్యను తీవ్రంగా ఖండించారు .

# విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న వీసీ ని తక్షణమే సస్పెండ్ చేయాలి



**-వి సీ నా నియంతృత్వ అధికారా**

**-ఏ ఐ ఎస్ ఎఫ్ - పి డి ఎస్ యు,**

**-(జార్జి రెడ్డి) పిడిఎస్యు ఆధ్వర్యంలో**

**కలెక్టరేట్ ముందు ధర్నా.**

**అక్షర విజేత ఖమ్మం :**

విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ పిడిఎసు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి మస్తాన్,జార్జి రెడ్డి సురేష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ఖమ్మం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఉమ్మడి వరంగల్, ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి ఖమ్మం ఉమ్మడి పరిధిలో ఉన్న కాకతీయ విశ్వవిద్యాలయంలో వివిధ డిగ్రీల మొదటి, మూడవ ఐదవ సెమిస్టర్ ఫలితాలు విడుదల కాగా యూనివర్సిటీ పరిధిలో పలు






కళాశాల ఫలితాలు నిలిపివేశారని, కాకతీయ పరిధిలోని 303 డిగ్రీ కళాశాలు ఉన్నాయి వీటిలో బకాయిలు చెల్లించని 117 కళాశాలల విద్యార్థుల సెమిస్టర్ ఫలితాలు నిలిపివేయడం తో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న వీసీని తక్షణమే సస్పెండ్ చేసీ, విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి లు శివ నాయక్ వంశీ. జార్జిరెడ్డి పిడిఎసు జిల్లా సహాయ కార్యదర్శి అజయ్పిడిఎసు నాయకులు సాయి నిఖిల్ వంశి ఇందు వర్ష టీబి విలాషా తదితరులు పాల్గొన్నారు

# కృషి నీవంతైతే విజయం నీకు దాసోహం అవుతుంది








**-ఇష్టపడిచదవండి..విజయం**

**మీవెంటే తహశీల్దార్ నాగరాజు**

**- జెడ్. పి.హెచ్.ఎస్,పాఠశాలలో**

**ఘనంగావార్షికోత్సవ వేడుకలు..**

**అక్షర విజేత నర్సింహులపేట**

మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో మంగళవారం రోజున వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహశీల్దార్ నాగరాజు, ఎం.పీ.డీ.వో, కిన్నెర యాకయ్య, జడ్.పి.హెచ్.ఎస్ పెద్దనాగారం ప్రధానోపాధ్యాయురాలు, జానకి సుమన పాల్గొన్నారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ తహశీ ల్దార్ నాగరాజు మాట్లాడుతూ, ఈ పాఠశాల 1930లో భారతదేశ స్వాతంత్ర్యానికి ముందే స్థాపించబడినదని, సుమారు 95 సంవత్సరాల పాఠశాలలో ఎంతో మంది విద్యార్థులు ఇక్కడ విద్యను అభ్యసించి ఎన్నో ఉన్నత శిఖరాలను, పదవులనుఅధిరోహించారని, విదేశాలలో సైతం స్థిరపడ్డారని, ఇంతటి ఘన చరిత్ర కలిగిన పాఠశాల వార్షికోత్సవాలలో పాల్గొనడం ఆనందంగా ఉన్నదని, పదవ తరగతి విద్యార్థులు పరీక్షల సమయంలో మానసిక సంఘర్షణకు లోను కాకుండా ఇష్టపడి చదవి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు,... అనంతరం ఎం.పీ.డీ.వో,





కిన్నెర యాకయ్య మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశిస్తూ, తరగతి గదులలో గురువులు బోధించే పాఠ్యాంశాలను శ్రద్ధగా విని త్వరలో జరగబోయే పదవ తరగతి వార్షిక పరీక్షలలో 10 / 10 జి.పి. ఏ సాధించి, జిల్లాలోనే పాఠశాల యొక్క పేరును ప్రథమ స్థానంలో నిలబెట్టాలని, చదువుకున్న పాఠశాలకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. పాఠశాలలో ప్రత్యేక అంశాలలో ప్రతిభ కనబరిచిన ఉత్తమ విద్యార్థులకు తహశీల్దార్ నాగరాజు ఎంపీడీవో కిన్నెర యాకయ్య చేతుల మీదుగా విద్యార్థులకు మెమొంటోస్ బహుమతి ప్రధానం చేశారు, అనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వి. వెంకటరెడ్డి, జి.రమాదేవి, కె. నరేందర్, డీ.ఎస్. శంకర్ నాయక్, కే. లింగయ్య, కె. శేఖర్, వి.వర కుమార్, ఏ. కృష్ణ, ఎస్. రాజు, ఆర్. సునీత, డి. రాగిణి, ఎన్. సుజాత, జి. పద్మావతి, కె. ఎల్లారెడ్డి, టి. సమ్మరాజు, ఎండి. నాగు మీరా, డి. సుగుణమ్మ, జె. మంగీలాల్, పి. నవీన్, బి. వెంకన్న, వి. ప్రియాంక, కే. వెంకట్రాములు, అటెండర్ వెంకటలక్ష్మి, స్కావెంజర్లు సుజాత, మమత, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# “కథాచంద్రిక” పుస్తకావిష్కరణ

**- బాల రచయిత్రి కొల్లి చంద్రిక రాసిన కథల సంపుటి “కథాచంద్రిక”**

**-చంద్రికను అభినందించిన డిడి కస్తాల సత్యనారాయణ, జాషువా సాహిత్య వేదిక అధ్యక్షులు మువ్వా శ్రీనివాసరావు**



**అక్షర విజేత ఖమ్మం :**

బాల రచయిత్రి కొల్లి చంద్రిక రాసిన కథల సంపుటి “కథా చంద్రిక” పుస్తకావిష్కరణ ఖమ్మం నగరం ఎన్ఎస్పీ కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కవి, రచయిత, విద్యావేత్త, జాషువా సాహిత్య వేదిక అధ్యక్షులు మువ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ... కథలంటే మన జీవితంలోంచి చూసినవి, విన్నవి, గమనించినవి, రాయడమేనన్నారు. కథలు నైతిక విలువలను నేర్పుతాయని, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతాయని, బాల్యదశలోనే కథలు చదవటమే కాక, కథలు రాస్తున్న కొల్లి చంద్రికను, అందుకు ప్రేరణ కలిగించిన బాల సాహితీవేత్త కొండ్రు బ్రహ్మంను అభినందించారు. అదేవిధంగా మరొక ముఖ్యఅతిథిగా విచ్చేసిన షెడ్యూల్ కులాల అభివృద్ధిశాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ... షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ హాస్టల్లో ఉంటూ ఇంత మంచి పుస్తకాన్ని రచించడం పట్ల చిన్నారి చంద్రికను ఐదువేల రూపాయలతో సత్కరించి అభినందించారు. భవిష్యత్తులో మరింత గొప్ప స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. చంద్రిక రాసినా కథలు పుస్తక రూపంలోకి రావడానికి సహకరించిన, ప్రోత్సహించిన కొండ్రు బ్రహ్మం, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో బాల సాహితీవేత్తలు గద్దపాటి శ్రీనివాస్, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, వసతి గృహ సంక్షేమ అధికారులు ఎన్.విజయ, జి .వరలక్ష్మి, ఎం.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు కన్నెగంటి వెంకటయ్య, రాచమల్ల ఉపేందర్, షఫీ, వై.వి, హెచ్ఎం రాజేంద్రప్రసాద్, పుస్తక ప్రోత్సాహకులు, ప్రేరణ కలిగించిన కొండ్రు బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించి చట్టబద్ధత కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**-పాలాభిషేకం కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్**



**అక్షర విజేత కామేపల్లిః-**

మన దేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు దాటినప్పటికీ ఏ ప్రభుత్వము బీసీల గురించి పట్టించుకోలేదని, దేశ చరిత్రలో ఎక్కడ ఎప్పుడు లేని విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి చట్టబద్ధత కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, క్యాబినెట్ మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ హర్షం ప్రకటించారు.

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో సోమవారం నాడు అసెంబ్లీలో జరిగిన బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదింపజేసిన రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు, బీసీ సంఘాల నాయకుల సమక్షంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ దాదాపు మూడు నెలల క్రిందట రాష్ట్ర వ్యాప్తంగా కులగణన కార్యక్రమం చేపట్టి, మేనిఫెస్టిలో ప్రకటించినట్లుగా 56.36% ఉన్న బీసీలకు విద్య ఉద్యోగాలలో, స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ ప్రకటించి పూర్తిస్థాయిలో అమోధించి, ప్రతిపక్ష పార్టీలను అన్నింటినీ ఏకతాటిపైకి తెచ్చి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్న రేవంత్ రెడ్డికి బీసీలు రుణపడి ఉంటారని, ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాల ను అభివృద్ధి పరచే ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని అన్నారు ఇదేవిధంగా పార్లమెంటులో ప్రతిపక్షాలు చిత్తశుద్ధితో బీసీ బిల్లును ఆమోదించేటట్లుగా కృషి చేయాలని పలికారు. ఈ కార్యక్రమంలో మేకపోతుల మహేష్ శీలం పుల్లయ్య, బత్తుల వీరబాబు, రాయల నాగ శంకర్ తురకబిక్ష%శీ%, చల్ల వీరన్న, బండి ఉపేందర్ బండి వీరన్న, బొమ్మ గాని వెంకన్న మామిళ్ల నరసయ్య మేకల మహేష్ బాబు, మంజుల రామకృష్ణ దేరంగుల తిరపయ్య చింతల వెంకయ్య, మరియు తదితర బీసీ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని కుళ్ళిన మృతదేహం





**అక్షర విజేత మల్యాల కొండగట్టు**

మల్యాల మండలం ముత్యంపేట గ్రామ శివారులోని కొండగట్టు కింద గల తుమ్మ చెరువు వద్ద గల ఒర్రెలో ఒక గుర్తు తెలియని మృతదేహం దాదాపుగా కుళ్ళిపోయినా స్థితిలో ఉండగా మంగళవారం అటుగా వెళ్లిన వ్యక్తులు కారోబార్ పైడిపల్లి రాజేష్ కు తెలుపగా పోలీసులకు సమాచారం అందించారు.సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై నరేష్ పరిశీలించి ఆధారాల కోసం వెతికారు,మగ శవం (45-50) సంవత్సరాల మధ్య వయస్సు ఉంటుందని కారోబార్ పైడిపల్లి రాజేశ్వర్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## - ఎదులాపురం మున్సిపాలిట నూతన కమిషనర్ ను కలిసిన

### - మద్దులపల్లీ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు.హరినాథ్ బాబు



**అక్షర విజేత ఏదులాపురం మున్సిపాలిటీ ::**

ఎదులాపురంమున్సిపాలిటీ,పెద్దతండ నందు నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆళ్ళ. శ్రీనివాస రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన మద్దులపల్లీ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు.హరినాథ్ బాబు.వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్,కందుకూరు.వెంకట నారాయణ, గోనె. భుజంగ రెడ్డి,నాగర్జునపు.ప్రద్యుమ్న చారి ,తోట.చిన్న వెంకట రెడ్డి,కిషోర్,హరి,యాకోబు,నగేష్,మల్లయ్య, సంగయ్య,వెంకటేష్,శ్రీను,వెంకట రాములు,శేష్ రెడ్డి,గౌస్,సాయి తదితర మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పట్టుదల చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

### - కాంగ్రెస్ జిల్లా నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి



**అక్షర విజేత తిరుమలాయపాలెం**

విద్యార్థులు శ్రద్ధ తో చదువుకొని ఉన్నత స్థాయి శిఖరాలకు ఎదగాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి తెలిపారు మంగళవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కీర్తిశేషులు నూకల నరేష్ రెడ్డి జ్ఞాపకార్థం మండల పరిధిలోని పడమటితండా ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు బ్యాగుల పంపిణీ చేయడం జరిగింది ఈ బ్యాగులో పంపిణీ కార్యక్రమం లో దాత నూకల నరేష్ రెడ్డి జ్ఞాపకార్థంగా పడమటి తండా కు చెందిన భూక్యా అశోక్ డొనేట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ జిల్లా నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి నూకల అభినవరెడ్డి మరియు బానోత్ సీతారామ్ భూక్యా ప్రవీణ్ గోగులోత్ శంకర్ ఉప సర్పంచ్ అజ్మీర సురేష్ బానోత్ సురేష్ బాదావత్ రాందాస్ ఇస్లావత్ లాలు గుగులోత్ కాశీరాం నునావత్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## జమిలి ఎన్నికలపై అవగాహన



**అక్షర విజేత మల్యాల కొండగట్టు**

మల్యాల మండలం మద్దుట్ల గ్రామంలో మంగళవారం మండల కన్వీనర్ బొబ్బిలి వెంకటస్వామి అధ్యక్షతన ఏకకాలిక ఎన్నికల సంస్కరణల కార్యశాల కార్యక్రమం నిర్వహించారు.ముఖ్యఅతిథి వాసాల రమేష్ మాట్లాడుతూ ఒకే దేశం ఒకే ఎన్నిక (జమిలి ఎన్నికలు) బీజేపీ దృష్టికోణం అని ఒకే సారి ఎన్నికలు నిర్వహించడం వాళ్ళ దేశానికి, రాష్ట్రానికి,ప్రతి గ్రామానికి,వార్డులకు జరిగే లాభాలను వివరించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు, మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం,మాజీ ఎంపీటీసీ సంఘని రవి,కో కన్వీనర్ కెల్లేటి రమేష్,రమ,బూత్ అధ్యక్షుడు పరమేష్,సంకుర్తి తిరుపతి,మల్లేశం,గుగ్గిల గంగారాం,అనిల్,గంగారెడ్డి,చంద్రయ్య,పొన్నం సాయి కుమార్,హర్షవర్ధన్,తోట రవి,మల్లయ్య,శ్రవణ్, నాగరాజ్,మల్లేశం,నక్కా ఆనందం,బిజెపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



# మధ్య గేటు ప్రాంతం లో ఆర్ యుబి నీ నిర్మించాలి








**అక్షర విజేత ఖమ్మం :**

ఖమ్మం నగరంలో నీ మధ్య గేట్ ప్రాంతం లో ఆర్ యు బి నీ వెంటనే నిర్మించాలని త్రీ టౌన్ పరిరక్షణ కమిటీ కన్వీనర్ గుండాల కృష్ణ,కమిటీ అధ్యక్షులు సన్నే ఉదయ్ ప్రతాప్ డిమాండ్ చేశారు. మద్య గేటు ప్రాంతంలో ఆర్ యు బి నీ నిర్మించాలని డిమాండ్ చేస్తూ మంగళ వారం త్రీ టౌన్ పరిరక్షణ కమిటీ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ల ఆధ్వర్యం లో అఖిల పక్ష పార్టీల ప్రతినిధులు బడ్జెట్ హెూటల్ నుండి గేటు వరకు ర్యాలీ నిర్వహించి గేటు ప్రాంతాన్ని పరిశీలించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాంతం లో గేటు వేసి ఉంచడం వల్ల వన్ టౌన్ ప్రాంతానికీ, త్రీ టౌన్ ప్రాంతానికి సంబందాలు తెగిపోయాయని తెలిపారు.ఫలితంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వ్యాపారాలు కుదేలైపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.సమస్య వల్ల వ్యాపార కూడలి గా వున్న వన్ టౌన్, త్రీ టౌన్ ప్రాంతాలతో పాటు పనుల నిమిత్తం అటుగా వెళ్ళే ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.ప్రభుత్వ అధికారులు ఈవిషయమై తగు చర్యలు తీసుకొని ఆర్ యు బి నీ వెంటనే నిర్మించాలని కోరారు.అనంతరం హైదారాబాద్ నుండి ఈ సమస్య ను తెలుసుకొనేందుకు వచ్చిన రామారావు కు వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చిన్ని కృష్ణారావు,సిపిఎం బాధ్యులు యర్రా శ్రీకాంత్,యర్రా శ్రీను, సిపిఐ బాధ్యులు నూనె శశిదర్ లతో పాటు వ్యాపార వర్గాల బాధ్యులు పాల్గొన్నారు.

# మార్చి 26న చలో రామోజీ ఫిలింసిటీ.





### -నిర్బంధాలను ఎదిరించి ఇండ్ల స్థలాలను సాధిస్తాం.
### -అధికారులు కూడా భూ కబ్జాదారునికే వత్తాసు
### -గుడిసెలు వేసుకున్న పేదలపై కేసులా.లి
### -సీపీఐఎం జిల్లా కార్యదర్శి పి.యాదయ్య.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

ఈ నెల 26న చలో రామోజీ ఫిలిం సిటీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఇండ్ల స్థలాల పట్టాలున్న పేదలకు సీపీఐఎం జిల్లా కార్యదర్శి యాదయ్య పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం విధించే నిర్బంధాలు ఎదిరించి, రామోజీ యాజమాన్యం ఆక్రమించిన ఇండ స్థలాలను సాధిస్తామన్నారు. రామోజీ ఆక్రమించిన స్థలాలకు విముక్తి కల్పిస్తామన్నారు. అందుకు వారం రోజుల ప్రభుత్వానికి గడువు ఇస్తున్నామన్నారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాయపోల్ లో మంగళవారం జరిగిన ఇండ్ల స్థలాల పేదలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిగొండ అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో 2007లో అప్పటి ప్రభుత్వం ఇళ్ల స్థలాలను నాగన్ పల్లి, పోల్కంపల్లి, రాయపోల్, ముకునూర్ గ్రామాల పేదలకు ఇండ్ల స్థలాల సర్టిఫికెట్లు జారీ చేసిందని తెలిపారు. కానీ ఆ భూముల్లోకి వెళ్లకుండా రామోజీరావు యాజమాన్యం ఇండ్ల స్థలాల పేదలను అడ్డుకుంటుందన్నారు. పేదలు ఇండ్లు నిర్మించుకుంటామంటే అడుగడుగున అడ్డంకులు సృష్టిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. పేదల కేటాయించి ఇండ్ల స్థానాలను వారికే అప్పజెప్పలని డిమాండ్ చేస్తూ దఫదఫాలుగా జిల్లా కలెక్టర్, ఆర్డీవో, ఇబ్రహీంపట్నం తహసిల్దార్లను కలిసి వినతి పత్రాలు అందజేశామన్నారు. రామోజీరావు యాజమాన్యం, సీపీఐఎం నాయకులు, పేదలతో సంయుక్తంగా చర్చలు జరిపి సమస్య పరిష్కరిస్తామని చెప్పిన మాటను కూడా అధికారులు భేకాతరు చేస్తున్నారని మండిపడ్డారు. అటు ప్రభుత్వం ఇటు అధికారులు, ఎమ్మెల్యే కూడా రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యానికే వంత పాడుతున్నారన్నారు. కానీ సీపీఐఎం నాయకులు పోరాటాన్ని అడ్డుకునేందుకు అనేక శక్తులు అడ్డుపడుతున్నాయని విమర్శించారు. ఎన్ని శక్తులు అడ్డుపడిన, ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు విధించిన, కేసులు నమోదు చేసిన పేదల కోసం వెనకడుగు వేసే ప్రసక్తే లేదని చెప్పారు. ఇప్పటికే ఈ ఇండ్ల స్థలాల పోరాటంలో సీపీఐఎం నాయకులపై కేసులు నమోదయాయని గుర్తు చేశారు. ప్రభుత్వం ఈ వారం రోజుల్లో సమస్య పరిష్కరి చూపకపోతే ఈనెల 26వ తేదీన సీపీఐఎం నాయకత్వంతో పాటు పేదలందరూ ఇండ్ల స్థలాల్లోకి వెళ్తామని హెచ్చరించారు. సీపీఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.సామెల్ మాట్లాడుతూ రామోజీ ఫిలింసిటీ ఆక్రమించిన పేదల ఇండ్ల స్థలాలను వెంటనే విముక్తి కల్పించాలని డిమాండ్ చేశారు. పేదల ఇండ్ల స్థలాలను ఆక్రమించిన రామోజీపై కేసులు నమోదు చేయాలని కోరారు. 2007లో ముదిగొండ భూపోరాట అమరుల త్యాగాల ఫలితంగా రంగారెడ్డి జిల్లాల్లో ఇండ్ల స్థలాలను సీపీఐఎం ఆధ్వర్యంలో సాధించిందని చెప్పారు. అప్పటి ప్రభుత్వం ఆ పోరాటానికి తలొగ్గి పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చిందన్నారు. కానీ సర్టిఫికెట్లు ఇచ్చినా.. ఆ స్థలాల్లోకి పోనివ్వడం లేదన్నారు. గత ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కూడా రామోజీకే వత్తాసు పలుకుతున్నారని మండి పడ్డారు. అధికారులు కూడా ఎందుకు రామోజీకి వత్తాసు పలుకుతున్నారని ప్రశ్నించారు. పేదల భూములు కబ్జా చేసిన రామోజిపై ఎందుకు కేసు పెట్టడం లేదని ప్రశ్నించారు. పేదల ఇండ్ల స్థలాల భూములు ప్రభుత్వానికి అవసరం ఉంటే పట్టా భూములను కొనుగోలు చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే త్వరలోనే సీపీఐఎం ఆధ్వర్యంలో పేదలు ఇండ్ల స్థలాల్లోకి వెళ్తానని హెచ్చరించారు. ఇండ్ల స్థలాల్లోకి వెళ్లకుండా పేదలను అడ్డుకోవాలని చూస్తే జరిగే పరిణామాలకు ప్రభుత్వానిదే భాధ్యతన్నారు.

రామోజీ ఫిలిం సిటీ ఇంటి స్థలాల పోరాట కమిటీ ఎన్నిక కన్వీనర్ గా పంది జగన్, కో కన్వీనర్ గా సిహెచ్ బుగ్గ రాములు కమిటీ సభ్యులుగా పెర్క యాదయ్య, అచ్చన రాములు, రాజుల రాణి, పాశం సుమలత, చెర్కురి బాల్ రాజ్, పి.ఎల్లమ్మ, ఓ.క్రిష్ణ, నౌసు సంతోష, పెద్దిగారి యాదయ్య, మేడిబాయి రాములు, సంపంగి బాలమ్మ, బాల్ రాజ్, కసరమోని జంగయ్య, కావలి జ్యోతి, ఈగల మణెమ్మ, కాసుల భారతమ్మ, మునగనూరి సుజాత, కడమంచి సునీత, కట్టా పాండులతో పాటు మరో 15మందితో కమిటీని ఎన్నుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐఎం జిల్లా కమిటీ సభ్యులు సీహెచ్ జంగయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు టి.నర్సింహ, మండల కమిటీ సభ్యులు ఎ.వెంకటేష్, సిహెచ్ నర్సింహ, ఎం.ఆనంద్, ఎం.నర్సింహ్మా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు విజయ, రాయపోల్ మాజీ ఎంపిటిసి నీరుడు బిక్షపతి, శాఖా కార్యదర్శులు కరుణాకర్ రెడ్డి, యాదయ్య, స్వామి, తింక యాదగిరి నాయకుల గూడెం అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే నా ప్రథమ కర్తవ్యము.

### - మార్కెట్లో రైతులకు సదుపాయాలు మెరుగుపరిచేందుకు నేను ఎప్పుడు ముందుంటాను.
### -నూతనంగా ఎన్నుకోబడిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశెట్టి మోహన్

**అక్షర విజేత, శంకర్ పల్లి**

శంకర్ పల్లి మండల కేంద్రంలో మంగళవారం రోజున మార్కెట్ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ ప్రస్థానంలో మరో కీలక ఘట్టం చోటు చేసుకుంది. ప్రజా సేవకు అంకితమై, నిరంతరం రైతుల అభివృద్ధికి కృషి చేసే కాశెట్టి మోహన్ తాజాగా శంకర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై, కాశెట్టి మోహన్ ను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాశెట్టి మోహన్ మాట్లాడుతూ, “రైతుల సంక్షేమమే నా ప్రథమ కర్తవ్యము. మార్కెట్లో సదుపాయాలు మెరుగుపరిచేందుకు నేను ఎప్పుడూ ముందుంటాను” అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, మండల, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు పాల్గొని కాశెట్టి మోహన్ కు అభినందనలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా మోహన్ తనదైన శైలిలో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయనున్నారని పలువురు నేతలు అభిప్రాయపడుతున్నారు.



# వర్గీకరణతోనే ఉద్యోగాలు భర్తీ చేయాలి

## -డాక్టర్ బి వి రాఘవులు

**అక్షర విజేత ఖమ్మం :**

గ్రూప్ 1,2,3, హాస్టల్ వెల్ఫేర్ ఉద్యోగాలలో తప్పకుండా ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని డాక్టర్ బివి రాఘవులు అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ప్రస్తుతం తెలంగాణలో భర్తీ చేస్తున్న ఉద్యోగాలలో ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలనే డిమాండ్ తో మాదిగ విద్యార్థుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు ఊటుకూరు రత్నాకర్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ పీజీ కళాశాల ఎదుట నిరసన దీక్షలు జరుగుతున్నాయి. ఈ దీక్షకు సంఘీభావంగా మంగళవారం హాజరైన రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వి.రాఘవులు మాట్లాడుతూ... ఉమ్మడి ఎస్సీ రిజర్వేషన్ల ఫలాలు అన్ని ఉప కులాలకు సమానంగా దక్కినప్పుడే రిజర్వేషన్ల సార్థకత చేకూరుతుందని దాని కొనసాగింపుగానే మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30 ఏళ్ళుగా ఎస్సి వర్గీకరణ న్యాయమైన పోరాటం జరిగిందన్నారు. ఆ పోరాట ఫలితంగానే సుప్రీంకోర్టు వర్గీకరణను సమర్థిస్తూ ఇచ్చిన తీర్పులో రాష్ట్రాలకు అధికారాన్ని కట్టబెట్టిందన్నారు. ఈ తీర్పు ఆధారంగా నేడు తెలుగు రాష్ట్రాల్లో వర్గీకరణ ఫలాలు అందించుటకు చట్టాలు ఏర్పడుతున్నాయని, అయితే ఒకపక్క చట్టాలు చేస్తూనే మరో ప్రక్క తెలంగాణ లో ఉద్యోగాలు భర్తీ చేయడం అనేది కుట్ర తో కూడిన అంశమని దీనివల్ల ఉమ్మడి రిజర్వేషన్లలో లబ్ధి పొందిన కులాలే మళ్లీ లబ్ధి పొందే ప్రమాదం ఉందని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్గీకరణ




వచ్చేంతవరకు ఎటువంటి నోటిఫికేషన్లు ప్రకటించమని చెప్పటం పట్ల హర్ష వ్యక్తం చేశారు. అలాగే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా వర్గీకరణ చట్టం వచ్చిన తర్వాతనే ఉద్యోగ నియామకాలు చేపడితే షెడ్యూల్ కులాల అభ్యర్థులకు ఎవరి వాటా ప్రకారం వారికి అవకాశాలు వస్తాయని గుర్తు చేశారు. ఈ దీక్షలో ఎంఎస్పి జాతీయ నాయకుడు బచ్చలకూర వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ తడికమళ్ళ శేఖర్, డాక్టర్ మోదుగు శ్యాంబాబు, రాణి మేడం, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర నాయకుడు సగ్గుర్తి శ్యాంబాబు, పడిశాల ప్రజ్యోష్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు, పీజీ, వ్యాయామ విద్యా కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎర్రుపాలెం వ్యవసాయ మార్కెట్ ని సందర్శించిన.. మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు



**అక్షర విజేత ఎర్రుపాలెం:**

మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు స్థానిక రక్షకబట నిలయం ఎదురుగా ఉన్న మార్కెట్ యార్డును మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మంగళవారం సందర్శించారు.అనంతరం స్థానిక నాయకులతో కలసి మార్కెట్ను లోన బయట పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి అభివృద్ధి దాని పురోభివృద్ధి గురించి పార్టీ నాయకులతో చర్చించి పలు సూచనలు సలహాలు తీసుకున్నారు. మండలంలోని రైతులందరికీ ఉపయోగపడే విధంగా తగు చర్యలు చేపడతామని రైతు సంక్షేమమే నా ధ్యేయమని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,సీనియర్ నాయకులు అనుమోలు వెంకట కృష్ణారావు, మీడియా ఇంచార్జి మల్లెల లక్ష్మణరావు, కంచర్ల వెంకట నరసయ్య,కడియం శ్రీనివాసరావు, డైరెక్టర్ గుడేటి బాబురావు,భాష,రాజీవ్ గాంధీ,టౌన్ అధ్యక్షుడు ఎస్కే ఇస్మాయిల్, శ్రీనివాసరావు, పిచ్చిరెడ్డి,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు



# 'టెస్సా' ఫోరం ఎన్నిక ఏకగ్రీవం



**అక్షర విజేత ఖమ్మం :**

తెలంగాణ ఎకనామిక్ అండ్ స్టాటిస్టికల్ సబార్డినేట్స్ అసోసియేషన్ (టెస్సా) టీఎన్జీవోస్ యూనియన్ కు అనుబంధంగా ఈరోజు టెస్సా ఫోరం ఎన్నిక టిఎన్జీవోస్ యూనియన్ పబ్లిసిటీ సెక్రటరీ ఎర్రమల్ల శ్రీనివాసరావు ఎన్నికల అధికారిగా వ్యవహరించి ఈరోజు ఏకగ్రీవంగా ఫోరమ్ ను ప్రణాళిక శాఖ ఉద్యోగులు ఎన్నుకున్నారు. టెస్సా ఫోరం అధ్యక్షుడు గా వి.సుమన్, కార్యదర్శి గా ఎన్. తిరుపతి రావు,కోశాధికారిగా డి.వి.సాయి



కుమార్,ఉపాధ్యక్షులు గా కె.శ్రీనివాస రెడ్డి, ఎమ్. కిష్టయ్య, కె.మధు,సహాయ కార్యదర్శి గా పి.మౌనిక, ఆర్గనైజింగ్ సెక్రటరి గా ఎమ్ .డి. జోహెందర్ సాహబ్ ,పబ్లిసిటీ సెక్రటరీ గా ఎన్.స్పందన, ఎగ్జిక్యూటివ్ సభ్యులు గా పి.రామకృష్ణ, బి.స్వాతి ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీఓస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ నూతన కమిటీ కి అభినందనలు తెలియజేశారు.టీజీజాక్ చైర్మన్ మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యలపై కార్యాచరణం ప్రణాళిక ప్రకటించారని ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టీఎన్జీవోస్ యూనియన్ శాయశక్తుల కృషి చేస్తుందని హామీని ఇచ్చారు.

# రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యుడుగా.

## - బసగళ్ల రాములు గౌడ్.



**అక్షర విజేత, శంకర్ పల్లి**

శంకర్ పల్లి మండల్ పరిధిలోని ఎల్వెర్తి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు బసగళ్ల రాములు గౌడ్ రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యుడిగా నియమితులయ్యారు. ఎల్వెర్తి గ్రామ ఎంపీటీసీ సభ్యుడుగా, శంకర్పల్లి మండల బిజెపి అధ్యక్షుడిగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఆయన అంచలంచలుగా ఎదిగారు.రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడి పదవి పార్టీ అధిష్టానం రాములు గౌడ్ కు బాధ్యతలు అప్పగించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం రోజున మండల కేంద్రంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం నూతనంగా ఎన్నికైన రాములు గౌడ్ ను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాములు గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడుగా నియమించినందుకు గాను కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షురాలు లీలావతి బయానంద్ యాదవ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు వాసుదేవ్ కన్నా, మున్సిపల్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, హరి గౌడ్, ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి ఏఎస్పీ చిత్తరంజన్





## -పదో తరగతి 400 మంది విద్యార్థులకు ప్యాడ్ పెన్ పెన్సిల్ వాటర్ బాటిల్ అందజేత

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**

పదో తరగతి విద్యార్థులు ఒత్తిడిని అధిగమిస్తే విజయం సాధ్యమని ఆసిఫాబాద్ సబ్ డివిజన్ ఏఎస్పీ చిత్త రంజన్ అన్నారు పోలీసులు మీ కోసం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆసిఫాబాద్ జెడ్ పి హెచ్ ఎస్ బాలికల పాఠశాలలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు ఏఎస్పీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పరీక్ష రాసే విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందజేశారు ఈ సందర్భంగా ఏఎస్పీ చిత్తరంజన్ మాట్లాడుతూ కృషి తపన పట్టుదల సమయ పాలన విజయానికి ముఖ్య సూత్రాలు అవుతాయని అన్నారు పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు ఆపట్టుదలతో ఇప్పుడు నేను ఆసిఫాబాద్ జిల్లాకు ఏఎస్పీగా పని చేస్తున్నానని అన్నారు దీనంటికి చదువే ప్రధాన కారణమని వివరించారు చదువు జ్ఞానాన్ని పెంచుతుందన్నారు ప్రతీ ఒక్కరు గొప్ప లక్ష్య సాధనకై ఆలోచన చేయాలన్నారు లక్ష్యం సాధించడానికి ఒత్తిడిని అధిగమించి ముందుకు వెళ్లాలని సూచించారు తన మీద తనకు నమ్మకం ఏర్పడ్డప్పుడే అనుకున్నది సాధించగలుగుతారని అన్నారు విద్యార్థులు ఎటువంటి భయం ఒత్తిడి లేకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని సూచించారు పరీక్షా సమయంలో ఏదైనా ఇబ్బందులు ఎదురైతే నేరుగా ఏఎస్పీ,లేక సిఐ సి సంప్రదించాలని తెలిపారు పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు పరీక్షకు సంబంధించిన సామాగ్రి అవసరం ఉంటే తమకు చెప్పాలని తెలిపారు సుమారు 400 మందికి పరీక్ష ప్యాడ్ పెన్నులు పెన్సిల్ రబ్బర్ చాక్మర్ వాటర్ బాటిల్ అందజేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ సీఐ రవీందర్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# గురుకుల పాఠశాలల్లో బ్యాక్ లాగ్ సీట్ల ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

**అక్షర విజేత కొండపాక**



సిద్దిపేట జిల్లా మహాత్మ జ్యోతి బాపులే గురుకుల పాఠశాలల్లో 6 నుంచి 9 తరగతులలోని బ్యాక్ లాగ్ సీట్ల భర్తీ కోసం దరఖాస్తులు చేసుకోవాలని సిద్దిపేట జిల్లా డి సి ఓ శివప్రసాద్ తెలిపాడు. ఆసక్తి కలవారు ఈవేల 31 వరకు దరఖాస్తు చేసుకోవాలని, ఏప్రిల్ 20న ప్రవేశపరీక్ష ఉంటుందని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సంవత్సర ఆదాయం లక్షన్నర, పట్టణ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రుల ఆదాయం రెండు లక్షలకు మించరాదని పేర్కొన్నాడు. దరఖాస్తులను ఆన్ లైన్ లో చేసుకోవాలని సూచించారు.

# జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 24 నుండి జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహణ

## - కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**

కొమరం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను ఈ నెల 24 నుండి మూడు రోజుల పాటు కౌటాల పోలీస్ స్టేషన్ వేదిక గా నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్ మంగళవారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు ఆసక్తిగల క్రీడాకారులు తమ తమ గ్రామాల నుండి ఒక్క టీం ని ఏర్పరచుకొని టీం కి సంబంధించిన వివరాలను ఈ నెల 22 శనివారం లోపు 84669 43511 కౌటల పోలీస్ స్టేషన్ నెంబర్ కి కాల్ చేసి తెలపాలి అని అన్నారు గెలుపొందిన మొదటి మూడు టీమ్స్ కి ప్రైజ్ మనీ, ప్రశంస పత్రాలు అందజేయనున్నట్లు ఎస్పీ తెలిపారు వేదిక : కౌటల పోలీస్ స్టేషన్




మార్చి 24,25,26 లలో నిర్వహణ గమనిక : ఒక్క గ్రామం నుండి ఒక్క టీమ్ కి మాత్రమే అవకాశం మార్చి 22 శనివారం లోపు టీమ్స్ లిస్ట్ వివరాలు 84669 43511 కౌటల పోలీస్ స్టేషన్ నెంబర్ కి కాల్ చేసి తెలుపగలరు

# నిరుపేద దివ్యాంగునికి కృత్రిమ అవయము కాలు ఉచితంగా అందజేసిన శ్రీ భవాని దివ్యాంగుల సేవ ఫౌండేషన్

## -ఫౌండర్, చైర్మన్ డాక్టర్ కందికంటి వెంకన్న.

**అక్షర విజేత మేడ్చల్ జిల్లా బ్యూరో**



హయత్ నగర్ లో శ్రీ భవాని దివ్యాంగుల సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద దివ్యాంగునికి కృత్రిమ అవయము కాలు ఉచితంగా మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలం పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ కే ఎల్ మహేందర్ నగర్ వికలాంగుల కాలనీకి చెందిన షేక్ రంజాన్ కుమారుడు జహంగీర్ ఒక కాలు ఇన్ఫెక్షనతో కట్ అయిన కారణంగా అతను నడవలేక ఇబ్బంది పడుతున్న పరిస్థితి గుర్తించి కృత్రిమ కాలు ని శ్రీ భవాని దివ్యాంగుల సేవ ఫౌండేషన్ వారు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు శ్రీ ఎర్ర హరిబాబు శ్రీ భవాని దివ్యాంగుల సేవా ఫౌండేషన్, ఆ సంస్థ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ కందికంటి వెంకన్న హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ప్రజలు తదితరులు పాల్గొని ఆ సేవా సంస్థ దివ్యాంగులకు చేస్తున్న సేవలను పలువురు కొనియాడారు.

## ఇటీవల అనారోగ్యం తో మరణించిన హెడ్ కానిస్టేబుల్ ఏం.డి బషిరుద్దీన్ కుటుంబ సభ్యులకు 2,20,000 రూపాయలు విలువ చేసే చెక్ అందజేసిన జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్..

**-పోలీస్ కుటుంబాలకు అండగా నిలుస్తాం : జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావు ఐపిఎస్...**



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఈస్ గాం పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తించిన ఎం.డి బషిరుద్దీన్ తేది 17.11.2024 న అనారోగ్యం తో మరణించగా ఆయన సతీమణి మరియు కుమారునికి కో-ఆపరేటివ్ సొసైటీ ద్వారా అందించవలసిన 2,20,000/- రూపాయల విలువ చేసే చెక్కు ను మంగళవారం రోజు జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్ జిల్లా పోలీస్ కార్యాలయం లో వారికి అందజేయడం జరిగింది ఈ సందర్భంగా మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబ ప్రస్తుత స్థితిగతులను ఎస్పీ అడిగి తెలుసుకోవడంతో పాటు వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ప్రభుత్వపరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందజేసేవిదంగా చూస్తామని వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు పోలీస్ శాఖ లోని సిబ్బంది అందరూ పోలీస్ కో ఆపరేటివ్ సొసైటీ లో సభ్యత్వం తీసుకోవాలని కోరారు. పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం తో పాటు వారి కుటుంబాలకి అండగా ఉంటామని ఎస్పీ అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ అడ్మిన్ పెద్దయ్య జిల్లా పోలీస్ కో ఆపరేటివ్ సొసైటీ కో-ఆర్డినేటర్ జఫరుద్దీన్ ఆర్.ఐ ఎం.టీ అంజన్న లు పాల్గొన్నారు

## ఎండిపోతున్న వరి పొలాలు





**- పడరానితిప్పలు పడుతున్న రైతులు.**

**అక్షర విజేత కొండపాక**

కొండపాక మండల వ్యాప్తంగా ఉన్న పంట పోలాలకు సాగునీరు అందక పంటలు ఉండిపో తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొద్దు అనక మాపు అన కష్టపడి వ్యవసాయం చేసి పంట పండించి ప్రపంచానికి ఆహారాన్ని అందించాలని రైతు కష్టపడితే, ఇప్పుడు రైతులు పండించే పంటలు ఎండిపోతుంటే అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. రైతులు ట్యాంకర్ల ద్వారా పొలాలకు నీళ్లు అందించిన సరిపోవడం లేదు. చేతికొచ్చిన పంట ఎండిపోతుందంటే రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మల్లన్న సాగర్ నుంచి సాగునీరు, తపస్పల్లి రిజర్వాయర్ ను నింపి, తపస్పల్లి రిజర్వాయర్ నుంచి డి4 కెనాల్ ద్వారా కొండపాక మండలంలోని పంట పోలాలకు సాగునీరు అందించాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

## మామిడి పంటలు అగ్నికి ఆహుతికాలి... రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**-సిపిఎం మండల కార్యదర్శి డి.బాల్ రెడ్డి**



**అక్షర విజేత వీపనగండ్ల:**

వీపనగరం మండల కేంద్రానికి చెందిన సంఘనమౌని వెంకటయ్య, పెద్ద శేషన్న,మిద్ద వెంకటయ్యలకు సంబంధించిన 300 పైగా మామిడి చెట్లు కాలిపోయి నష్టం జరిగింది. ఈ సందర్భంగా వీపనగండ్ల సిపిఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సందర్శించి కాలిపోయిన మామిడి తోటను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి డి.బాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తిలు 300 మామిడి చెట్లు,50 పైపులు,డ్రిప్పు,ట్రాన్స్ ఫర్ తగలబెట్టడం వలన 5 లక్షల పైగా నష్టం కావడం జరిగింది. తక్షణమే ప్రభుత్వం అధికారులు,ఉద్యానవన శాస్త్ర అధికారులు కాలిపోయిన చెట్లను పరిశీలించి నష్టపరిహారం లెక్క కట్టి నివేదిక పంపి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈ మధ్యకాలంలో జిల్లాలో పెబ్బేరు మండలం,గుమ్మడం గ్రామం,వీపనగండ్ల మండలం గోపాల్ దీన్నే గ్రామంలో గడ్డివాములు దగ్ధం కావడం జరిగింది. ఈ రకంగా కాలిపోయి నష్టపోతున్న రైతులకు ప్రభుత్వపరంగా రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఈశ్వర్,వెంకటేశ్వర్ గౌడ్,బాలస్వామి,రామకృష్ణ, నరసింహ,నక్క శీను,రైతులు వెంకటయ్య,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను వెలికితీయడంలో జర్నలిస్టులదే కీలక పాత్ర.

**- ప్రతి జర్నలిస్టులు తమ ఆరోగ్యం పై శ్రద్ధ కలిగి ఉండాలి.**

**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.**

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.**



వనపర్తి టీయూడబ్ల్యూజే ( ఐజేయు) ఆధ్వర్యంలో చిట్యాల గ్రామ శివారులోని దేశినేని శ్యామలమ్మ ఫంక్షన్ హాల్లో మెడికోవర్ హాస్పిటల్స్ హైటెక్ సిటీ వారి సహకారంతో జిల్లాలోని జర్నలిస్టులకు ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. టీయూడబ్ల్యూజే (ఐజెయూ) రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి వైద్య పరీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, ఎన్నో సమస్యల్ని వెలుగులోకి తీసుకువచ్చి పరిష్కారం దిశగా చొరవ చూపుతారని చెప్పారు. మన దేశంలో ఎంతోమంది గొప్ప జర్నలిస్టులు ఉన్నారని, పెద్ద పెద్ద కుంభకోణాలను బయట పెట్టడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించారని కొనియాడారు. జర్నలిస్టులు సమయాభావం లేకుండా పని చేస్తుంటారు కాబట్టి, వారి సొంత ఆరోగ్యం పైన సైతం శ్రద్ధ వహించాలని సూచించారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించకపోతే డయాబెటిస్, బిపి, గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల దృష్టి సారించాలన్నారు. శారీరకంగా ఫిట్ గా ఉండడం అనేది చాలా ముఖ్యమని, ఎన్ని కోట్లు పెట్టిన కొనలేనిది ఆరోగ్యమేనని కాబట్టి జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. నిత్యం వ్యాయామం చేయడంతో పాటు, ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. వ్యాయామం చేయడానికి తీరికలేని పరిస్థితుల్లో కనీసం ఫోన్లో మాట్లాడేటప్పుడు అయినా వాకింగ్ చేయడం ఉత్తమమని సూచించారు. నిత్యం వాకింగ్ చేయడం, వ్యాయామం చేయడం వల్ల అనేక వ్యాధుల్ని దరిచేరనీయకుండా చేయవచ్చని అన్నారు. ఏదైనా వ్యాధిని ముందుగానే గుర్తించడం ఉత్తమం అని, అందులో భాగంగానే జర్నలిస్టులు ఈ మెడికల్ క్యాంపు సద్వినియోగం చేసుకొని తమ జీవనశైలిలో మార్పులు చేసుకోవడం మేలని చెప్పారు. జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఎన్నో మంచి కార్యక్రమాలు జరుగుతున్నాయని కలెక్టర్ గుర్తు చేశారు. మిషన్ మధుమేహ, టీబీ స్క్రీనింగ్ వంటి కార్యక్రమాలతో ఉచితంగా ఇంటింటికి వెళ్లి ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వీటన్నిటిని అందరూ సద్వినియోగం చేసుకోవడమే, ప్రజల్లోకి కూడా తీసుకువెళ్లాలని కలెక్టర్ సూచించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి పి సీతారాం మాట్లాడుతూ ఆరోగ్యం అనేది ప్రతి ఒక్కరికి ఎంతో ముఖ్యమని, మంచి జీవన శైలిని పాటించడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని చెప్పారు. జిల్లాలో ప్రభుత్వం ద్వారా నాణ్యమైన విద్య, వైద్యం అందించబడుతుందని ప్రతి ఒక్కరూ వాటిని సద్వినియోగం చేసుకునేలా ప్రజల్లోకి కి తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేశారు. మీడియా వారు సమాజంలో ఉన్న సమస్యల్ని పత్రికల్లో రాయడం ద్వారానే ఉన్నతాధికారులకు విషయాలు తెలుస్తాయని, తద్వారా అవి పరిష్కారం అవుతాయని చెప్పారు. కేవలం సమస్యలే కాకుండా ప్రభుత్వం చేసే మంచిని కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. టి యు డబ్ల్యూ జే రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో టి యు డబ్ల్యూ జె ప్రారంభమై 70 సంవత్సరాలు పైగా అవుతోందని, ఉమ్మడి జిల్లాలో 40 సంవత్సరాలుగా జర్నలిస్టుల సంక్షేమం కోసం టీయూడబ్ల్యూజే ద్వారా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అనేక మంచి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. జిల్లా కలెక్టర్ వైద్యరంగంపై ప్రత్యేక చొరవ తీసుకొని అనేక కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. సీనియర్ జర్నలిస్టు మల్యాల బాలస్వామి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడానికి జర్నలిజం గొప్ప అవకాశం అని భావించి, వనపర్తి జిల్లాలో దాదాపు 40 ఏళ్ల నుంచి జర్నలిస్టుగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు వారు యూనియన్ తరపున జిల్లా కలెక్టర్ ను శాలువాతో సన్మానించారు. అదేవిధంగా డిపిఆర్ఓ సీతారాంను, జిల్లా వైద్యశాఖ అధికారి శ్రీనివాసులును, మెడికవర్ ఆసుపత్రి కార్డియాలజిస్ట్ దయా వాస్పనిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమ నిర్వహణను ముందుండి నడిపించిన జర్నలిస్టులు బొడ్డుపల్లి లక్ష్మణ్, మన్యం, తైలం అరుణ్ రాజ్ , గంధం దినేష్, కుమార్ లను కలెక్టర్ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్ ప్రతినిధులు, జర్నలిస్టులు, వైద్యశాఖ అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆశ వర్కర్ల సమస్యలపై కలెక్టరేట్ ఎదుట ధర్నా



**- సిఐటియు మండల కన్వీనర్**

**అక్షర విజేత తిరుమలాయపాలెం**

ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నేడు జరిగే కలెక్టరేట్ ధర్నాని జయప్రదం చేయాలని డిమాండ్స్ తో కూడిన సమ్మె నోటీసు ను సుబ్లేడ్ %ూజఎ% వైద్యాధికారిని డాక్టర్ వసుంధర కు సిఐటియు ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిఐటి మండల కార్యదర్శి వశపంగు వీరన్న మాట్లాడుతూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశలకు రాష్ట్ర ప్రభుత్వము 18 వేల వేతనము నిర్ణయించాలని ప్రమోషను పిఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశాలకు ఏఎన్ఎం పోస్టులు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని వెయిటేజ్ మార్కులు ఇవ్వాలని కోరారు గతంలో ఇచ్చిన హామీల ప్రకారం ఆశాలకు 50 లక్షలు ఇన్సూరెన్స్ చెల్లిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని ఆశాలకు పని భారం తగ్గించాలని పారితోషికం లేని పనులు చేయించకూడదని ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను అమలుపరచాలని కోరుతూ నేడు ఖమ్మం కలెక్టరేట్ ధర్నా జరుగుతుందని స్కీం వర్కర్ లందరూ తమ హక్కులను కాపాడుకోవడం కోసం పోరాడి సాధించుకోవాలని వారి సందర్భంగా ఆశలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు కూరపాటి లత, దోమళ్ళ సత్యవతి, మోటమరి నాగేంద్ర విజయ, ఊర్మిళ జ్యోతి తదితరులు పాలొగొన్నారు.

## గ్రామీణ వైద్యుడిని పరామర్శించిన గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం నేతలు



**అక్షర విజేత ఖమ్మం:**

సింగరేణి మండలానికి చెందిన గ్రామీణ వైద్యుడు వద్దే రంగారావుపై ఈనెల15వ తేదీ రాత్రి కామేపల్లి మండలంలోని నెమలిపురి తండాలో ఆ గ్రామస్తులకు వైద్య సేవలు అందించి తిరిగి ఇంటికి వస్తున్న తరుణంలో 8-40 నిమిషాలకు నెమలిపురిలో గత ఎంతో కాలం నుండి వైద్యం చేస్తున్న గ్రామీణ వైద్యుడు రాధాకృష్ణ సుపారి మాట్లాడిన ఐదుగురు వ్యక్తులు కారులో వచ్చి ఆ తండా చెరువు సమీపంలో గల మూలమలుపు వద్ద రాడ్డుతో దాడి చేసి హత్యయత్నానికి పాల్పడ్డారు. తీవ్రంగా గాయపడిన వద్దే రంగారావును వెంటనే చికిత్స నిమిత్తం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. ఏటీఎంపై అదే రాత్రి కామేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం రంగారావు ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పిట్టల నాగేశ్వరరావు, అనంతారపు వెంకటాచారి, జిల్లా ఉపాధ్యక్షులు నారపోగు సుదర్శన్, సింగరేణి మండల అధ్యక్షులు మండేపూడి వీరయ్య చౌదరి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని పరామర్శించారు. రంగారావు ధైర్యంగా ఉండాలని దోషులను చట్టపరంగా శిక్షించేందుకు తమ వంతు సహకారం సంఘపరంగా అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

## రాజీవ్ యువ వికాసం పథకంలో వికలాంగుల కార్పొరేషన్ను చేర్చాలి.

**-5 శాతం వికలాంగులకు కేటాయించాలి.**

**--వికలాంగుల కార్పొరేషన్ను బలోపేతం చేయాలి.**

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025 మార్చి 17 నాడు ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకంలో ఎస్సి, ఎస్టి, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ లతో పాటు వికలాంగుల కార్పొరేషన్ ను చేర్చాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ కార్పొరేషన్స్ ద్వారా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు 6000కోట్ల రూపాయలతో 5 లక్షల మంది నిరుద్యోగులకు 1 లక్ష నుండి 4 లక్షల వరకు లోన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం చేసింది. ఈ పథకం ద్వారా 25,000 మంది నిరుద్యోగ వికలాంగులకు మేలు జరుగుతుంది. 2016వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో 5 శాతం ప్రత్యేకంగా వికలాంగులకు కేటాయించాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ విడుదల చేసిన నోటిఫికేషన్లలో ఎక్కడ కూడా వికలాంగులకు రిజర్వేషన్ అమలు చేస్తామని పేర్కొనలేదు. రాష్ట్ర ప్రభుత్వం మిగతా కార్పొరేషన్లకు ఇస్తున్న ప్రాధాన్యత వికలాంగుల కార్పొరేషన్ కు ఇవ్వడం లేదు. ప్రభుత్వం నిర్లక్ష్యం వలన వికలాంగుల కార్పొరేషన్ దివాళా తీసే పరిస్థితి ఏర్పడింది. రాజీవ్ యువ వికాసం పథకం అమలు కోసం విది విధానాలను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలి. రాజీవ్ యువ వికాసం పథకం అమలు కోసం ఎస్సి, ఎస్టీ, బీసీ కార్పొరేషన్స్ ఇచ్చిన నోటిఫికేషన్స్ ను సవరణ చేసి, వికలాంగులకు 5శాతం రిజర్వేషన్ అమలు అయ్యేలా తిరిగి నోటిఫికేషన్ జారీ చేయాలి. వికలాంగులకు రిజర్వేషన్స్ అమలు చేయకుండా లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించడం అంటే వికలాంగులను మోసం చేయడమే అవుతుంది. రాజీవ్ యువ వికాసం పథకంలో వికలాంగుల కార్పొరేషన్ను చేర్చకుంటే ఉద్యమం చేస్తామని ఎన్.పి.ఆర్.డి తెలంగాణ జిల్లా కమిటీ హేచ్చరిస్తుంది అని రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అశాన్నగారి భుజంగరేడ్డి, జిల్లా ప్రదాన కార్యదర్శి జేర్కోని రాజు తెలిపారు.

## సివిల్ సప్లై కమిషనర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్



**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

హైదరాబాద్ సివిల్ సప్లై కార్పొరేషన్ భవనంలో సివిల్ సప్లై కమిషనర్ డిఎస్ చౌహాన్ ని మర్యాద పూర్వకంగా కలిసి, పూల మొక్క ఇచ్చిన ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్, ఈ సందర్భంగా రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడం జరిగింది. కమిషనర్ సానుకూలంగా స్పందించారనీ అన్నారు.

# ములుగు జిల్లా కేంద్రంలో 9వ రోజు నిరసన దీక్ష

**-మాదిగలంతా వర్గీకరణ చట్టం అమలులోకి వచ్చేంత వరకు పోరాటం చేయాలి.**

**-ఎం ఎస్ పి పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాంబాబు మాదిగ.**



అక్షర విజేత ములుగు ప్రతినిధి:

ములుగు జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఆఫీస్ వద్ద పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా ములుగు జిల్లా కేంద్రంలో రిలే నిరాహార దీక్ష నేటికీ 9వ రోజు చేరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ ములుగు మండల అధ్యక్షులు కోతి కార్తీక్ మాదిగ ఆధ్వర్యంలో, నిరసన దీక్ష కొనసాగిస్తుండగా దీక్ష శిబిరానికి ముఖ్య అతిథులుగా వచ్చేసినటు వంటి ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఇరుగుపైడి మాదిగ, ఎమ్మెస్పీ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాం బాబు మాదిగ గార్లు మాట్లాడుతూ,మాలల కుట్రలు వర్గీకరణపై ఎత్తులు చివరి క్షణం వరకు కూడా అడ్డుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని, మాదిగలంతా వర్గీకరణ చట్టం అమలులోకి వచ్చేంతవరకు పోరాటం చేయాలనీ పైకి ఎస్సీ రిజర్వేషన్లు పెంచాలని మాట్లాడుతున్నట్టు కనిపిస్తున్న, లోపల ఎస్సీ వర్గీకరణ ఆపాలనే డిమాండ్ ప్రధానంగా మాలలకు ఉన్నదనీ, ఎస్సీ కులాల జనాభా మళ్ళీ గణన చేయాలని ఏకసభ్య కమిషన్ నివేదిక అమలు చేయొద్దని ఎస్సీ వర్గీకరణ శాస్త్రీయంగా లేదని రాజ్యాంగ విరుద్ధమని, కమిషన్ను రద్దు చేయాలని అంతిమంగా వర్గీకరణ ఆపాలని మాలల ప్రజా ప్రతినిధులు, మాల నాయకులు డిమాండ్ చేస్తూ ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచుతున్నారని, వీళ్ళ ఒత్తిడి వల్లే ఇన్ని రోజులుగా జాప్యం జరిగిందనీ, వాయిదాల మీద వాయిదాలు వేసుకుంటూ ఉద్యోగాల భర్తీ పూర్తి చేస్తున్నారు కనుక, ఎస్సీ వర్గీకరణ చట్టం అమలులోకి వచ్చేంతవరకు యుద్ధంలో ఉండాల్సిన బాధ్యత ప్రతి మాదిగ బిడ్డ మీద ఉన్నదని స్పష్టం చేశారు..ఈ కార్యక్రమంలోఎమ్మెస్పీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మరాఠీ రవీందర్ మాదిగ, విహెచ్పిఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు కొడారి సాంబయ్య మాదిగ, ఎంఎస్పి పార్టీ జిల్లా కార్యదర్శి కాడాపక శ్యామ్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు తోకల రాంబాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రొంటాల బిక్షపతి మాదిగ, ఎం ఎస్ పి పార్టీ ములుగు మండల అధ్యక్షులు దూడపాక రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు పారునందుల శంకర్ మాదిగ, మంతెన రాజేందర్ మాదిగ, మేకల దేవేందర్ మాదిగ, మేకల సురేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్ట్

**-అరెస్టుతో ఉద్యమాన్ని ఆపలేరు...బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ముంత శివ**



అక్షర విజేత వీపనగండ్ల:

వీపనగండ్ల మండల కేంద్రంలో మంగళవారం నాడు బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులను ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముంత శివ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 15 నెలలు గడుస్తున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని నియమించకుండా రాష్ట్రంలో విద్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని వారు అన్నారు. అదేవిధంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం భూముల అమ్మకానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని తీసుకోవడాని నిరాకరిస్తూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర శాఖ తలపెట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొనడానికి సిద్ధమైన బీఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని వారు తెలిపారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థ నిర్వీర్యం కాకుండా పోరాడుతున్న తమను ముందస్తు ఆరెస్టులతో రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవడం తగదని బీఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు.ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు సృష్టించినా తమ పోరాటాలు ఆపమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు మంగ దొడ్డి శేఖర్ యాదవ్, మండ్ల వీరబాబు,నల్లబోతుల క్రాంతి,సాయిరాం,అశోక్,చిన్నయ్య,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-తాండూరు అంతారం కొత్త రేషన్ కార్డు లబ్దిదారులకు రేషన్ బియ్యం అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు**



అక్షర విజేత, తాండూరు

పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం అని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు తాండూరు మండల అంతారం గ్రామంలో మంగళవారం కొత్తగా తెల్ల రేషన్ కార్డుల లో పేర్లు నమోదు అయిన కుటుంబాలకు కాంగ్రెస్ నాయకులు చేతుల మీదగా రేషన్ బియ్యం పంపిణీ ప్రారంభించారు.తాండూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డె శ్రీనివాస్, డైరెక్టర్ కరీం, పీఏసీఎస్ డైరెక్టర్ పెండా నర్సింలు, గ్రామ పెద్దలు వడ్డె చంద్రయ్య, కోస్గి ఆశన్న, దస్తగిరిపేట్ బీజే శ్రీనివాస్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ ప్రకాష్, జంగని మొగులప్ప, ముస్తాఫ్, పెండా దేవదానం, ఎల్. రాజేందర్ రెడ్డి తదితరులు కొత్తగా లబ్ధిదారులకు రేషన్ బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామి మేరకు అర్హులైన ప్రతి లబ్దిదారునికి రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నారని అన్నారు.తాండూరు ఎమ్మెల్యే సహకారంతో నియోజకవర్గంలోని పేదలు రేషన్ కార్డులను దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. కొత్త కార్డులు రాకపోయినా లబ్దిదారులకు బియ్యం పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆంజనేయులు, తుమ్మనపల్లి మాణిక్యం, యువకులు సిహెచ్ మొగులప్ప, ప్యాట్ల బాలప్ప, బీజే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల ఘనంగా వీడ్కోలు

**-పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలి.**



అక్షర విజేత వీపనగండ్ల:

వీపనగండ్ల మండల కేంద్రంలో వార్షికోత్సవం మరియు విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. పాఠశాలలోని 9వ తరగతి విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.భాను ప్రకాష్ సభ అధ్యక్షులుగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి నరసింహ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ చిట్టెమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలకు విద్యార్థులు భయంతో ఆందోళనకు గురికాకుండా విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో 10వ తరగతి పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. అలాగే పాఠశాల కమిటీ చైర్మన్ చిట్టెమ్మ మాట్లాడుతూ విద్యార్థుల పరీక్షలు మంచి రాసి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆనంద రెడ్డి,మహేశ్వర్,శ్రీనివాసులు,హేమలత,మైపాల్ రెడ్డి,శ్రీనివాస్,శంకర్ ,మంజుల,కవిత,సాయిలత తదితరులు పాల్గొన్నారు.

# ఐనెల్లి ఆదర్శ పాఠశాలలో విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని

**-కరణ్ కోట్ ఎస్ఐ విఠల్ రెడ్డి**



అక్షర విజేత, తాండూరు

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని కరణ్ కోట్ ఎస్ఐ,విఠల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తాండూర్ మండలం ఐనెల్లి శివారిలో ఆదర్శ పాఠశాల కళాశాలలో విద్యార్థులకు నేను సైతం కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై, విఠల్ రెడ్డి, మాట్లాడుతూ ప్రస్తుతం పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్నాయి విద్యార్థులు దృష్టిలో పెట్టుకొని భయాందోళనకు గురికావద్దు అన్నారు. ప్రస్తుత వాతావరణం లో పరీక్ష రాసేలా సిద్ధంగా ఉండాలని సూచించారు. అనంతరం తల్లి ప్రేమపై విఠల్ రెడ్డి, పలు విషయాలు వివరించారు నేను సైతం ఆదర్శ రాకంచెర్ల మాజీ సర్పంచ్ పెంటయ్య మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని మంచి ఉద్యోగం సాధించాలన్నారు.దీనివల్ల తల్లిదండ్రులతో పాటు గ్రామానికి కూడా మంచి పేరు వస్తుందన్నారు. అంతేకాకుండా తల్లిదండ్రుల శేష జీవితం ఎంతో ఆనందంగా గడుపుతారు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీదేవి సిబ్బందితోపాటు కస్తూర్బా బాలికల విద్యాలయం విద్యార్థులు పాల్గొన్నారు

# అందుబాటులో ఉండని ప్రాథమిక పశు వైద్య సిబ్బంది

**-వైద్య సిబ్బంది కోసం గంటల తరబడి రైతులు ఎదురుచూపులు..**






అక్షర విజేత వీపనగండ్ల:

వీపనగండ్ల మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రాథమిక పశువైద్య కేంద్రంలో వైద్య సిబ్బంది లేక వచ్చినటువంటి రైతులు ఎదురుచూస్తున్నారు. రైతులను అడిగి తెలుసుకోగా ఉదయం సమయంలో వైద్య సిబ్బంది అందుబాటులో లేక పశువులకు,గొర్రెలకు వైద్యం చేయించుకొని త్వరగా పొలాల కాడికి వెళ్లాలంటే పశు వైద్య సిబ్బంది సమయం పాటించకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారని చెప్పుకొచ్చారు. కాబట్టి జిల్లా ఉన్నత అధికారులు స్పందించి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# బిజెపి దృష్టి కోణం,ఒకే దేశం ఒకే ఎన్నిక చల్ల శ్రీలతరెడ్డి





అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కేంద్రంగా ఆర్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఒకే దేశం – ఒకే ఎన్నిన సమావేశాన్ని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీలతరెడ్డి మాట్లాడుతూ లోక్‌సభ మరియు రాష్ట్ర అసెంబ్లీలకు ఎన్నికలు ఒకేసారి, ఒకే రోజున లేదా సరైన సమయంలో జరగడం వల్ల ఎన్నికల ప్రక్రియను క్రమబద్ధీకరించడం, ఎన్నికల తరచుదనాన్ని తగ్గించడం మరియు సమయం మరియు వనరులను ఆదా చేసుకోవచ్చని అన్నారు.అదేవిదంగా ఒకే దేశం – ఒకే ఎన్నికలు నినాదంతో దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికల నిర్వహణకు కేంద్రం సిద్ధపడుతోందని, రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్ సభకు వేర్వేరుగా ఎన్నికలు జరగడం వల్ల దేశంలో ఎప్పుడూ ఏదో ఒక ఎన్నికలు జరుగుతున్నాయని ఆ విదానాన్ని మార్చి దేశ ప్రగతిపై ప్రభావం చూపుతుందని భావిస్తున్నది కేంద్రం అని ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల అభివృద్ధి మరింత వేగం అవుతుందని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు, ఒకే దేశం, ఒకే ఎన్నిక జిల్లా, మండల కో-ఆర్డినేటర్లు, కన్వీనర్లు, కో-కన్వీనర్లు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# వి5 జర్నలిస్ట్ శంకర్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన డి ఎం అండ్ హెచ్ ఓ, డా.అల్లం అప్పయ్య.



అక్షర విజేత ములుగు ప్రతినిధి:

బుద్ధారం గ్రామానికి చెందిన వి5 సీనియర్ జర్నలిస్ట్ ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్ ఇటీవల గుండె పోటుతో మరణించగా, వారి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని హనుమకొండ డిఎంహెచ్వో డాక్టర్ అల్లం అప్పయ్య సహకారంతో అందజేయడం జరిగినది. ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ బుద్ధారం గ్రామంలో శంకర్ కుటుంబానికి ముంజల బిక్షపతి గౌడ్ 50 కేజీల బియ్యం సహాయం చేయడం జరిగింది. అనంతరం ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ, శంకర్ జర్నలిస్టుగా ప్రభుత్వానికి, ప్రజలకు రథసారథిగా ప్రజా సమస్యలపై పనిచేసినరని ప్రజల పక్షాన వార్తలు రాసేవారని ముంజల అన్నారు. నిస్వార్ధంగా నీతి, నిజాయితీగా జర్నలిస్టుగా, ప్రజల పక్షాన పని చేసినారని ముంజల అన్నారు. ప్రభుత్వం స్పందించి తొగరి శంకర్ కుటుంబాన్ని ఆదుకోవాలని ముంజల అన్నారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ కూడా ఆదుకోవాలని ముంజల అన్నారు. చాలా బీద కుటుంబంతో శంకరన్నకు భార్య ,ఇద్దరు పిల్లలు ఉన్నారని చాలా బీదవారని ముంజల అన్నారు. శంకర్ గండ్ర సత్యనారాయణ ఎమ్మెల్యే గారి సొంత గ్రామం అయినందున తప్పకుండా ఆదుకోవాలని ముంజల అన్నారు. జర్నలిస్టు శంకర్ మరణం ములుగు జిల్లాకు తీరని లోటని ముంజల బిక్షపతి గౌడ్ అన్నారు. ఈ బీద కుటుంబం గురించి హనుమకొండ డిఎంహెచ్ఓకు విషయం తెలుపగా, వెంటనే స్పందించి 50 కేజీల బియ్యం ఇవ్వడం చాలా గర్వించదగ్గ విషయమని ముంజల అన్నారు. హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ అల్లం అప్పయ్య గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేసినారు. ముంజల బిక్షపతి గౌడ్ వెంట ములుగు జిల్లా సాధన సమితి ప్రధాన కార్యదర్శి నూనె శ్రీనివాస్, మొగిలి తదితరులు ఉన్నారు.

## అవకాశాలను అందిపుచ్చుకున్నవారే విజేతలు



చీకటితో వెలుగే చెప్పెను నేనున్నానని, ఓటమితో గెలుపే చెప్పెను నేనున్నానని, నేనున్నానని నీకేం కాదని, నిన్నటిరాతని మార్చేస్తానని, తగిలే రాళ్ళని పునాది చేసి ఎదగాలని, తరిమే వాళ్ళని హితులుగా తలచి ముందుకెళ్ళాలని, కన్నుల నీటిని కలల సాగుకై వాడుకోవాలని, కాల్చే నిప్పును ప్రమిదగ మలిచి కాంతి పంచాలని, గుండెతో ధైర్యం చెప్పెను, చూపుతో మార్గం చెప్పెను, అడుగుతో గమ్యం చెప్పెను "నేనున్నానని" అంటూ ఓ కవి ఆత్మవిశ్వాసంతో అడుగులు ముందుకువేసి కదలమంటూ మనలో ఆవరించి ఉన్న నిరాశా నిస్పృహలను తొలగించే ప్రయత్నం చేస్తున్నాడు.నిజమే ప్రతి మనిషికి జీవితమనే పోరాటంలో విజయాన్ని వెలుగులతోను ఓటమిని చీకటితోను పోల్చుతారు చాలా మంది. కానీ ఓటమి చెందిన ఏ మనిషి కూడా అంతిమంగా అదే ఓటమితో తన జీవితాన్ని ముగించడు. ఇది వాస్తవం కూడా. ఒకవేళ అదే నిజమైతే ప్రపంచాన్ని జయించాలని బయలుదేరిన అలెగ్జాండర్ పురుషోత్తముడి చేతిలో ఓటమిపాలై మరణించాలి కదా? అలా జరగలేదే! అంటే ఓటమి తర్వాత వారు తిరిగి తన సైనిక బలగాల్ని, యుద్ధ సామర్థ్యాలను (శిక్షణ) మెరుగుపర్చుకున్నారని భావించాలి, అలాగే ఓడిన యుద్ధంలో వారు చేసిన పొరపాట్లను మళ్ళీ జరుగకుండా ప్రయత్నం చేసి గెలిచారంటే వారిలో గెలవాలనేకాంక్ష ఏమేరకు వారిని రగిల్చిందో అర్థం చేసుకోవచ్చును. అంతెందుకు "1857 సిఫాయిల తిరుగుబాటు" విఫలం ఐనట్లుగా మనం అనేక కారణాలను చరిత్ర పుస్తకాలలో చదువుకున్నాం, కారణం ఏదైతేనేం ఒకవేళ అప్పుడే ఆ తిరుగుబాటులో మనం విజయం సాధించి వుంటే బ్రిటిష్ వారిని మనం మరో తొంబై సంవత్సరాలు భరించి వుండాల్సి వచ్చేది కాదు.ఆ తర్వాత అడపాదడపా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాట్లు, ఉద్యమాలు జరిగినా కఠినంగ అణిచివేయడం మూలంగా మనకు స్వాతంత్ర్యం రావటం ఆలస్యం అయింది. అంటే వ్యక్తుల పోరాటాలలో ఏదో లోపం ఉన్నట్లుగా మనం ప్రాథమికంగా భావించాల్సి ఉంటుంది. అంటే యుద్ధమైన, పోటీ పరీక్ష ఐనా అంతిమంగా మనిషిపై ప్రభావం చూపుతుంది. యుద్ధం ఐతే యుద్ధంలో పాల్గొన్న దేశాలపై ప్రత్యక్షంగా, ఇతర దేశాలపై పరోక్షంగా ఉంటుంది. ఓ నిరుద్యోగి పోటీ పరీక్షలు రాస్తే ఆ ప్రభావం అతని మానసిక స్థితిగతులపై ఆధారపడి ఉంటుంది, వారి ఆత్మ విశ్వాసమును భట్టి విజయం నిర్ణయింపబడుతుంది. అలాగే ప్రణాళికబద్ధమైన కార్యాచరణ కూడా వారి విజయంపై ఆధారపడి ఉంటుంది అంటే 'విజయం' అంత సులభంగా ఎవరికీ లభించదు. అంటే మనం కాలానుగుణంగా భవిష్యత్తును నిర్మించుకోవాల్సిన ప్రణాళిక వేసుకోవడం తప్పనిసరి. విద్యార్థికైనా, రైతుకైనా, వ్యాపారవేత్తకైనా ప్రణాళిక తప్పనిసరి. అంటే ఈ ప్రపంచంలో ఎలాంటి ప్రణాళికా లేకుండా ఎవరూ ఉండరనేది వాస్తవం. అంతెందుకు మన ఇంట్లో తిరిగే చీమలు, దోమలు, ఈగలు కూడా వాటి ఆహారం కోసం 'అన్వేషణ' చేస్తాయి. ఈ సూత్రం ప్రకృతిలో ప్రతి ప్రాణికీ వర్తిస్తుంది.

అవకాశాలను అందిపుచ్చుకున్నవాడు శిఖరాగ్రం పైన కనిపిస్తాడు. అవకాశాలు వున్నా వాటిని సద్వినియోగం చేసుకొనే తెలివి తేటలు ప్రదర్శించక నిరుద్యోగిగానో, జులాయిగానో కాలక్షేపం చేస్తూ విలువైన సమయాన్ని దుర్వినియోగం చేస్తారు కొంతమంది. కాని వారికి తెలియని విషయం ఏమిటంటే 'టైమ్' ఎవరికైన ఒకే విధంగా ఉంటుందనేది. దానిని సద్వినియోగం చేసుకుంటే మన జీవితం మారిపోతుందని, దుర్వినియోగం చేసుకుంటే జీవితం వున్న చోటే ఉంటుందనేది కూడా కఠోర సత్యం. కాబట్టి అవకాశాలు అనేవి ప్రతి మనిషికి తలుపుతడుతూనే వుంటాయి. వాటిని ఎలా ఉపయోగించుకున్నామనేది మన ప్రతిభ పై ఆధారపడి వుంటుంది. మైక్రోసాఫ్ట్ సిఇఓ సత్య నాదెళ్ళ, గూగుల్ సిఇఓ సుందర్ పిచారు లకు అవకాశాలు కానీ ఉద్యోగాలు కానీ ఇంటికి వచ్చి ఎవరూ ఇవ్వలేదు. వారి ప్రతిభ ఆధారంగానే వారికి ఆ ఉద్యోగాలు దక్కాయన్నది మనం గమనించాలి. కాబట్టి మన చదువులో ఎంతమేరకు ప్రతిభను కనబరిచామో, చదివిన చదువు మన జీవితాన్ని ఎంతమేరకు ప్రభావితం చేయగల్గింది అన్నది ఓసారి ఆలోచించాలి. ప్రభుత్వాలు ఉద్యోగాలు ఇవ్వట్లేదని తిడుతూ కూర్చోవడం కాదు, అసలు మన దగ్గర వున్న ప్రతిభాసామర్థ్యాలు ఏమేరకు వున్నాయన్నది విశ్లేషించుకోవాలి? ప్రతి సంవత్సరం, డిసెంబర్, జనవరి మధ్యలో సివిల్ సర్వీసెస్ నోటిఫికేషన్, అలాగే స్టాఫ్ సెలక్షన్, రైల్వే రిక్రూట్మెంట్ సెల్, బ్యాంకింగ్ ఉద్యోగాల నోటిఫికేషన్లు, ఆర్మీ నియామకాలు జరుగుతాయని ఎంతమంది నిరుద్యోగులకు తెలుసు? వాటికి అర్హతలు వున్నా వాటిపై అవగాహన ఉండదు సిద్ధం అవరు. మరి ఉద్యోగం ఎవరు ఇవ్వాలి, ఎలా ఇవ్వాలి, దేని ఆధారంగా ఇవ్వాలి అనేది ఆ అర్హతలు వున్న అభ్యర్థులు ఆలోచించుకోవాలి?

నిజంగా మీలో ప్రతిభ వుంటే ఈరోజుల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు అపారంగా పెరిగాయనేది అందరికి తెలిసిన విషయమే. ప్రైవేటు రంగంలో కోట్లలో ప్యాకేజీ ఆఫర్లు ఇస్తున్నప్పుడు, మీ దగ్గర వున్న డిగ్రీ పట్టా నాసిరకమైనది కాకపోవచ్చు, మీ మెదడును మీరు సక్రమంగా వాడకపోవడం వల్లనే మీరు నిరుద్యోగులుగా మారుతున్నారన్నది నిజం కాదా? "అగాధమౌ జలనిధిలోనే ఆణిముత్యమున్నదిలే, శోధించి సాధించాలి అదియే ధీరగుణం" అన్న మహాకవి మాటల్ని స్ఫూర్తిగా తీసుకొని గెలుపు ఓటములు, రాత్రీపగలు, నాణేనికి బొమ్మ బొరుసు లాంటివి. ఒక ఓటమి లక్ష ఆలోచనలకు వేదిక కావాలి. ఓటమికి కారణాలు అన్వేషించి తిరిగి అటువంటి లోపాలు తలెత్తకుండా ఈ సారి రాయబోయే పరీక్ష ఏదైనా అది అకాడమిక్, నాన్ అకాడమిక్ పరీక్ష కావొచ్చు%ొ% ప్రణాళికాబద్ధంగా పోరాటం చేయండి. తప్పకుండా విజయం వరిస్తుంది.

మీ చుట్టూ వున్న ప్రకృతిని ఓసారి గమనించండి, ఒక రోజు కాలంలో ఎన్ని మార్పులకు గురౌతుందో పరిశీలించండి. ఉదయం ఓ రకంగా, మిట్ట మధ్యాహ్నం మరో రకంగా, సాయంత్రం అస్తమిస్తున్న సూర్యుడు మిమ్మల్ని మంత్రముగ్ధుల్ని చేస్తాడు. రోజులో సమయం మారినట్లే మనలో మార్పు రావాలి. 'డబ్బులు ఊరికే రావు' అన్నట్లు అవకాశాలు కూడా అరుదుగా వస్తువుంటాయి. అలా వచ్చినప్పుడే అందిపుచ్చుకోవాలి. అలా అందుకొని ముందుకెళ్ళిన వారే విజేతలుగా నిలబడగలరు.మొన్న జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్ని ఓసారి పరిశీలించండి 78 సంవత్సరాల డోనాల్డ్ ట్రంప్ రెండవసారి అధ్యక్ష పీఠం ఎలా ఎక్కడో ఓసారి విశ్లేషించుకోండి. ఎలాంటి ప్రచారం, నిర్వహించకుండా గెలిచాడా? 27 జులై 2024 న ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓ సభలో ప్రసంగిస్తుండగా ఓ అగంతుడు ట్రంప్ పై కాల్పులు జరపగా త్రుటిలో తప్పించుకొని నేడు అమెరికా అధ్యక్షుడిగా ఎదగటం ప్రశంసనీయం కాదా? ఇలా చెప్పుకుంటూపోతే ఎన్నో సంఘటనలు, సందర్భాలను ప్రస్తావించాల్సి ఉంటుంది. కాబట్టి 'మీరు ఎక్కవలసిన రైలు జీవిత కాలం లేటు' అన్నట్లు కాకుండా ఎక్కాల్సిన రైలు ప్లాట్ ఫాం పైకి రాకముందే మీ ప్రణాళికను సిద్ధం చేసుకొని రైలు ఎక్కండి. అది ఖచ్చితంగా మిమ్మల్ని లక్ష్యం వరకు తీసుకెళ్తుంది, ఇంకెందుకు ఆలస్యం లేవండి.

# అధికారంలో ఉంది కాంగ్రెస్సే పదవులు వస్తున్న వారు మాత్రం పార్టీ మారిన నాయకులకేనా

**-పార్టీ మారిన వారికి పదవులు ఇస్తే.**

**- 30 ఏళ్లుగా జెండా మోసినవారికి జెండ కర్రనే దిక్కాయేనా?**

**అక్షర విజేత, శంకర్ పల్లి**





శంకర్ పల్లి మున్సిపల్, మండలంలోని కాంగ్రెస్ పార్టీలో చేవెళ్ల నియోజకవర్గం స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య తన వర్గ పోరు లో నామినేట్ పదవులు ఇప్పించడం ద్వారా కొంతమంది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేముకాంగ్రెస్ పార్టీలో నేను సీనియర్ అని చెప్పుకోవడానికి సిగ్గుగా ఉంది. అవమానంగా ఉంది ఈ దానికి కారణం మొత్తం పార్టీలో పెద్దతనం చేసే వాళ్ళదే 30 ఏళ్ల నుంచి పార్టీ కార్యకర్తగా ఉన్న వారిని అనగదొక్కుతూ ఉన్నారు . అలాంటప్పుడు ఇలాంటివారు ఎందుకు ముందుకు రారు పైసలు ఉన్నవాడికి పదవులు పైసలు లేని వారికి చేతిలో జెండా తప్ప మరి ఏమి మిగిలేది లేదు ఏ పార్టీలోనైనా కార్యకర్తకు జరిగేది అదే అందుకే ఏ పార్టీలో కార్యకర్త అయిన పార్టీలో ఆలోచించి అడుగు వేయాలి, ఆలోచించి మాట్లాడాలి, ఆలోచించి తిరగాలి తప్ప మరి చేసేది ఏమీ లేదు స్టేట్ కార్యకర్తలకే దిక్కులేదు అందులో మండల స్థాయి కార్యకర్తలు మనం ఎంత దీనిలో ఎవరు కూడా నోరు మెదపరు 40 సంవత్సరాల నుండి లేని కాంగ్రెస్ పార్టీలో దుస్థితి ఇప్పుడు ఇలా మొదలైంది. ఇది ఎవరి పాలన, ఎవరి పెత్తనం, ఎవరి బలం, ఎవరికి ఏమీ తెలియడం లేదు, ఇలాగే పార్టీ అధికార నాయకులు వారి పెత్తనంపై ఇలాగే చేస్తే ఇకపై ముందు పార్టీ కొనసాగే అవకాశాలు లేవని కార్యకర్తలు పార్టీకి రాజీనామా చేయాల్సి వస్తుందని అంటున్నారు. చేయగలిగింది ఏమీ లేదు, అయినా నిన్నటి వరకు జడ్పిటిసి చేసిన వారికి వెంటనే పదవులు ఇవ్వడం వల్ల కార్యకర్తలలో రాజకీయాలు అంటేనే దూరంగా ఉండాలని ఆలోచనలు వస్తున్నాయని అంటున్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే కాలనీ ( బిసి కాలనీ)లో నూతన అంగన్వాడి సెంటర్ ఏర్పాటు చేయాలనీ అదనపు కలెక్టర్ కి వినతిపత్రం అందజేత.

**-అంబేద్కర్ యువజన సంఘం మక్తల్.**

**అక్షర విజేత... నారాయణపేట/ మక్తల్**



మక్తల్ పట్టణ కేంద్రలోని మహాత్మ బాపూలే కాలనీ( బిసి కాలనీ)లో సంచార తెగకు చెందిన బుడగజంగాలు మరియు దక్కలి సామాజిక వర్గానికి చెందిన పిల్లలు దాదాపు 60 మంది దాకా ఉన్నారని,ఈ పిల్లలు పుట్టుకతోనే తీవ్రమైన పౌష్టికాహార లోపంతో అనేక అనారోగ్యాలకు గురి అవుతున్నారని,వీరికోసం అక్కడ నూతన అంగన్వాడి సెంటర్ను ఏర్పాటు చేయాలని కోరుతూ అదనపు కలెక్టర్ బెన్ శాలం కి మెమొరాండం ఇవ్వడం జరిగింది.అదేవిధంగా వారితో మాట్లాడుతూ వీరి తల్లిదండ్రులకు ఉన్న నిరాక్షరాస్యత,సామాజిక వెనుకబాటుతనం వీరి పిల్లలకు కూడా వచ్చే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తూఇప్పటికీ కూడా ఈ కాలనీకి కనీసం ఒక కిలోమీటర్ పరిధిలో కూడా అంగన్వాడి సెంటర్ లేకపోవడం విచారకరం.కావున వెంటనే మహత్మ బాపులే ( బిసి కాలని) కాలనిలోని పేద పిల్లలకు అంగన్వాడి కేంద్రాన్ని ఏర్పాటు చేసి పౌష్టిక ఆహారాన్ని,పూర్వ ప్రాథమిక విద్యను అందించి,అందరితో పాటు చదువు, ఆరోగ్యంగా బ్రతికే హక్కును ప్రభుత్వాలు వారికి కల్పించాలని కోరడం జరిగింది. దీనికి అదనపు కలెక్టర్ సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులకు మీ యొక్క వినతి పత్రాన్ని ఫార్వర్డ్ చేయిస్తానని,అంతేకాకుండా నూతన అంగన్వాడి సెంటర్ ఏర్పాటుకు తనవంతుగా ప్రయత్నం చేస్తానని కూడా చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ అధ్యక్షులు పృథ్వీరాజ్ , క్రియాశీలక సభ్యులు శ్రీహరి,తేజ, రమేష్,రవి కుమార్,శ్రీనివాస్,క్రాంతికుమార్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్టళ్ళలో విద్యార్థినీల ప్రతిభను వెలికితీసేందుకే యువ ఉత్సవ్





**-ఆకట్టుకున్న సైన్స్ ఎగ్జిబిషన్, ఫోటో గ్యాలరీ, సాంస్కృతిక కార్యక్రమాలు**

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

ప్రభుత్వ హాస్టళ్ళలో ఉంటూ విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలోయువ ఉత్సవ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి రాంచందర్ నాయక్ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ట్రైబల్ వెల్టేర్ బాలికల డి కళాశాలలో ఏర్పాటు చేసిన యువ ఉత్సవ్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ హాస్టళ్ళలో చదువుకున్న విద్యార్థులు నేడు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. కళాశాల విద్యార్థినీలు సైన్స్ ఎగ్జిబిషన్లో భాగంగా వివిధ రకాల ప్రదర్శనల్లో తమ ప్రతిభకు పదును పెట్టారన్నారు. నూతన ప్రయోగాలతో విద్యార్థినీల విజ్ఞానం పెంపొందడంతో పాటు భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. యువ ఉత్సవ్లో భాగంగా కల్చరల్, మొబైల్ ఫోటో గ్యాలరీ, డ్రాయింగ్, పోయట్రి, స్పీచ్, సైన్స్ ఎగ్జిబిషన్(గ్రూప్), సైన్స్ ఎగ్జిబిషన్(ఇండిజ్యూవల్) వంటి 7రకాల పోటీల్లో విద్యార్థినీలు ఉత్తమ ప్రతిభను కనభర్చినట్లు తెలిపారు. ప్రతిభ కనభర్చిన విద్యార్థినీలకు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సుక్క సుమీల, నెహ్రూ యువ కేంద్రం ఉమ్మడి జిల్లా అధికారి ప్రదీప్ సింగ్, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# భరోసా' కేంద్రాన్ని సందర్శించిన ఎస్పీ.

**- మహిళలకు అండగా భరోసా కేంద్రం**

**- తక్షణమే బాధితులకు సూచనలు, సలహాలు, సహాయం అందించాలి**

**- జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఐపీఎస్**



కామారెడ్డి లైంగికదాడికి గురైన బాధితురాలు ఫిర్యాదు చేసినప్పటి నుంచి కేసు ట్రయల్ కు వచ్చే వరకూ, పరిహారం ఇప్పించేవరకూ భరోసా సెంటర్ అండగా నిలుస్తుందని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర అన్నారు. శనివారం వడ్లురు రోడ్డు కు గ్రీన్ హెూమ్ లో గల భవనంలో వున్న భరోసా సెంటర్ ను జిల్లా ఎస్పి సందర్శించారు. పోక్సో చట్టం పరిధిలోకి వచ్చే కేసుల్లోని బాధిత మహిళలను అక్కున చేర్చుకుని వారికి వైద్యుడు, సైకాలజిస్టు, పోలీసులు సహాయం చేయడం, ప్రభుత్వం నుంచి పరిహారం ఇప్పించడం వంటి సేవలతో బాధితులకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో 'భరోసా' కేంద్రం పని చేస్తుందని అన్నారు. బాధితులు రాగానే సత్వర న్యాయానికి కృషి చేస్తారని పెర్కొన్నారు. లైంగిక దాడులకు గురైనా బాధితులకు భరోసా కల్పించడంతో పాటు వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. జిల్లాలో ఎక్కడైనా పోక్సో, లైంగికదాడుల కేసులు నమోదు కాగానే బాధితులను నేరుగా భరోసా సెంటరుకు తీసుకొస్తున్నామన్నారు. తక్షణమే బాధితులకు సూచనలు, సలహాలు అందించాలని అధికారుల ను, సిబ్బందిని ఆదేశిస్తున్నామని పేర్కొన్నారు. బాధితులకు న్యాయపరమైన సూచనలు అందించి, వారికి ఎవరూ లేనప్పుడు భరోసా సెంటర్ లో ఆశ్రయం కల్పించాలన్నారు. వీటితో పాటు ఈ భరోసా సెంటర్లు బాధితులకు నైపుణ్యాలను నేర్పించి, వారిని సమాజంలో ఉన్నతంగా జీవించేలా దోహదపడుతుందన్నారు. అందుబాటులో వున్న లీగల్, మెడికల్, చిన్నారుల కౌన్సెలింగ్ గదులు, స్టేట్మెంట్ రికార్డు సమావేశ గదులను పరిశీలించిన ఎస్పి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి కె. నరసింహా రెడ్డి , జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ తిరుపయ్య, భరోసా సెంటర్ యస్ఐ జ్యోతి, భరోసా సిబ్బంది పాల్గొన్నారు.